REGISTERED No 1119

విడిపత్రిక అణా.

అనుబంధము

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 14-4-40 ఆదివారము MADRAS, SUNDAY APRIL 14, 1940 { No. 13

కాంగ్రెసు లోకలుబోర్డులగూడ వదలవలెను - రాష్ట్రపతి ప్రకటన

శాసనోల్లంఘ నోద్యమం మహాత్ముని హెచ్చరిక

7 జర్మను యుద్ధనౌకలు ముంచివేయబడెను

స్వీడనుకు మిత్రమండలి అభయం

సేనలకు దారి ఇవ్వవలయునని స్వీడనును జర్మనికోరును

బాల్కనురాజ్యములు జర్మని ఒత్తిడికి గురియగుట

హాలెండు బెల్జియములలో సంరక్షణపు ఏర్పాటులు

స్వీడనుకు జర్మని ఒత్తిడి

పారిస్, ఏప్రిలు 13:—

నార్వే డెన్మార్కు సముద్ర ప్రాంత్యములందు బ్రిటిష్‌వారు గనులనుంచుటచే సముద్రమార్గమున నార్వేకు జర్మనిసేనలను పంపుటకు వీలులేకున్నది. ఈ కారణమువల్ల జర్మనిసేనలు నార్వే చేరుటకు దారి ఇవ్వవలయునని జర్మని ప్రభుత్వమువారు స్వీడనుప్రభుత్వమువారిని ఒత్తిడి చేయవచ్చునని యు, ఈ కోరికను స్వీడనుప్రభుత్వమువారు నిరాకరించినచో, హిట్లరు స్వీడనుపై దండయాత్ర సలుపునని యు సైనికశాఖ నిపుణులు అభిప్రాయపడుచున్నారు.

మిత్రమండలి అభయము

పారిస్, ఏప్రిలు 13:—

జర్మనిసేనలు స్వీడనుపై దండెత్తివచ్చినచో స్వీడనుకు అన్నివిధముల సహాయపడ మిత్రమండలి ప్రభుత్వములు తీర్మానించుకొనినట్లు రూఢిగ తెలియుచున్నది. (రూటరు)

హిట్లరు స్వీడనుపై దండెత్తును

పారిస్, ఏప్రిలు 13:—

సైనికవిమర్శకులందు గొప్ప అనుభవముగల మారిస్ గారు పెటిటు పరిసియనుపత్రికకు ఇట్లు వ్రాసిరి:—

నార్వేలో రెండుడివిజనులు జర్మనిసేనలున్నవి. నార్వేప్రభుత్వమువారు తమసేనలను జతపరచుకొనుచున్నారు. నార్వేచుట్టు గనులంచబడుటచే జర్మనిసేనలు స్వీడనుమీదనే నార్వేచేరగలవు. ఈపరిస్థితులలో స్వీడనుపై దండయాత్రసలుప హిట్లరు తీర్మానించుకోవచ్చును. ఇట్లు జరుగునని భయపడుటకు కూడ తగు ఆధారము లున్నవి.

స్వీడనువిషయమున జర్మనివైఖరి

పారిస్, ఏప్రిలు 14:—

నార్వే డెన్మార్కు సముద్రప్రాంతములందు మిత్రమండలిరాజ్యములు గనులనుంచుటచే స్వీడను విషయమున జర్మనివైఖరి మారినదని పారిసుపత్రికలు సూచించుచున్నవి. నార్వేయందున్న జర్మనిసేనలకు స్వీడనుమీదుగనే సహాయము చేయవలసియున్నది. సేనలను ఆయుధసామగ్రిని నార్వేకుపంపుటకై స్వీడనురయిలుమార్గముల నుపయోగింప అనుమతి యివ్వవలయునని హిట్లరు స్వీడనును కోరవచ్చును. స్టాకుహోంనగరమునందలి జర్మని రాయబారి స్వీడను అధికారులకు ఈ కోరికను సూచించిరనియు, స్వీడను ప్రభుత్వమువా రీకోరికను అంగీకరించునట్లు జర్మని అధికారులు ఒత్తిడిపరయుచున్నారనియు తెలియుచున్నది.

స్టాకుహోంలో సంరక్షణపు ఏర్పాటులు

స్టాకుహోం, ఏప్రిలు 14:—

స్టాకుహోం నగరవీధులలో నేటిదినము భారీ కవచములు ధరించిన సైనికులు కాపలాకాయ నియమింపబడిరి. నగరమునందలి ముఖ్యప్రదేశములలో ఇసుకబస్తాలు నిలవచేయబడుచున్నవి. మోటారు లారీలలో సైనికులు ఆయుధసామగ్రి సరిహద్దులకు పంపబడుచున్నవి. రహస్యమునుపగిన అన్ని ఏర్పాటులు గావింపబడుచున్నవి గాని ఎట్టిప్రత్యేకస్థితి లేర్పడినను ఎదుర్కొనుటకు అన్ని సన్నాహములు గావింపబడిన విని అధికారులు తెలుపుచున్నారు. (రూటరు)

హాలెండులో భయము

ఆత్మరక్షణసన్నాహములు

హాలండు ప్రభుత్వప్రకటన

హేగ్, ఏప్రిలు 13:—

నేటిదినము హాలండు ప్రభుత్వమువా రీక్రింది ప్రకటన గావించిరి:—

ఏ సైనికులకు నైన స్వాతంత్ర్యమును సంరక్షించుకొనవలెనని హాలండు ప్రభుత్వమువారు దృఢనిశ్చయము గావించుకొనియున్నారు. సంగ్రామము జరుపుచున్న రాజ్యములతో హాలండుప్రభుత్వమువారు బాంబాటి ఏర్పాటులను గావించుకొనెను. ఈ విషయము సంగ్రామము జరుపుచున్న ఉభయ పక్షములకు తెలియజేసెను."

సంరక్షణపు ఏర్పాటులు

ఆంస్టర్డమ్, ఏప్రిలు 13:—

హాలండు ప్రభుత్వమువారు దేశసంరక్షణపు ఏర్పాటులను చురుకుగ సాగించుచున్నారు. హేగ్‌నగరమున ముఖ్యమైన భవనములచుట్టు మరఫిరంగి లంచబడినవి. నగరవీధులలో తుపాకులుధరించి సైనికులు కాపలా కాయుచున్నారు. కొన్ని జిల్లాలలో ఒకవిధమగు సైనికశాసనము అమలునందుంచబడినది.

జర్మని ప్రచారము

లండన్, ఏప్రిలు 13:—

హాలండు తాటస్థ్యమును భంగపరుప మిత్రమండలి రాజ్యము లుద్దేశించుచున్నట్లు కొన్ని విదేశపత్రికలయందు వార్తలు ప్రకటింపబడెను. ఇదంతయు జర్మనివారి గుప్తప్రచారమనియు, మిత్రమండలి కిట్టి ఉద్దేశమున్నదను ఆరోపణను ఎవ్వరు నమ్మరనియు బ్రిటిషు అధికారులు తెలుపుచున్నారు.

బెల్జియం సంరక్షణపు ఏర్పాటులు

బ్రూసెల్సు, ఏప్రిలు 13:—

బెల్జియంలో కడచిన మూడుదినములనుండి ఆందోళన ఉద్వేగము అధికమైనది. సంపూర్ణముగ తటస్థముగ నుండవలయునని ప్రభుత్వమువారు తీర్మానించుకొనియున్నారు. దేశమునందంతయు సంరక్షణపు ఏర్పాటులు చురుకుగ సాగుచున్నవి. ప్రభుత్వకార్యాలయములు, రేడియోస్టేషనులు ఇతర ముఖ్యధనముల ఎదుట సైనికులు కాపలాకాయుచున్నారు.

బాల్కను రాజ్యములకు ఉపద్రవము

బ్రెమ్సుపత్రిక హెచ్చరిక

ఇంగ్లండులో సంప్రదింపులు

లండను, ఏప్రిలు 13:—

ఈ యుద్ధమునకు బాల్కనురాజ్యములకు కలిగిన సంబంధము గురించి లండను బ్రెమ్సుపత్రిక ఈక్రింది సంపాదకీయ వ్యాఖ్య ప్రకటించినది:—

ఈ యుద్ధమువల్ల బాల్కనురాజ్యముల స్థితిగతులందు కలుగగల మార్పులను గురించి బ్రిటిషు ప్రభుత్వమువారు జాగ్రతతో గమనించుచున్నారు. స్కాండినేవియా రాజ్యముల అనంతరము జర్మనిదృష్టి బాల్కనురాజ్యముల పైబడునటు తగ్గును. ఈ రాజ్యములలో ఉత్పత్తియగు ముఖ్యపదార్థముల నన్నిటిని తమకే సప్లయి చేయవలయునని ఆయారాజ్యముల ప్రభుత్వములను జర్మని అధికారులు ఒత్తిడిచేయుచున్నారు. డాన్యూబునదిపై నావల రాకపోకల విషయమున సంపూర్ణాధికారములను స్వాధీనపరచుకొన జర్మని ప్రభుత్వము ప్రయత్నించుచున్నది. ఈ విషయములందింత వరకు గూగోస్లావియా మాత్రమే జర్మనీ ప్రభుత్వములు జర్మనికి లొంగిపోక ప్రతిఘటించుచున్నవి. వాగ్దానములవల్లను, బెదరింపులవల్లను తన కోరికలను సఫలపరచుకొన జర్మని ప్రయత్నించుచున్నది. అప్పటికి బాల్కనురాజ్యములు ప్రతికూలముగనున్న సైనికబలముతో తన కోరికలను సఫలపరచుకొన హిట్లరు పూనుకొనును.

బాల్కనురాజ్యముల రాయబారుల సమావేశము

లండను, ఏప్రిలు 13:—

హాలిఫాక్సు ప్రభువుగారి కోరిక ననుసరించి లండనుకు గడచినవారము వచ్చిన బాల్కను రాజ్యములందలి బ్రిటను రాయబారులు, ఈ వారము దినములనుండి ప్రతిదినము సమావేశమై హాలిఫాక్సు ప్రభువుగారితో సంభాషణలు జరుపుదురని. సోమవారమునాడు కడపటి సమావేశము జరుగునని యు ఆనాడే అందరు లండనువదలి తమ ఉద్యోగస్థానములకు ప్రయాణమయ్యెదరని యు తెలియుచున్నది.

ప్రతిఘటనము అణచివేయబడును

నార్వేలో జర్మనిసేనాని ప్రకటన

నార్వేకు బ్రిటను ఫ్రాన్సుల అభయము

పారిస్, ఏప్రిలు 13:—

నార్వేలోని జర్మని ప్రధాన సేనాని జెనరలు పాల్కెను హార్సుటుగారు బ్రాడ్‌కాస్టుద్వారా ఈ క్రింది ప్రకటన గావించిరి:—

నార్వే ప్రభుత్వమువారి ఉత్తరువుల ననుసరించి నార్వే సేనయందు చేరుటకై ప్రయత్నించువారు తుపాకీలతో కాల్చి చంపివేయబడుదురు. జర్మని సేనలను ప్రతిఘటించుటకై నార్వేవారు జరుపు ప్రయత్నములు కఠినమగు విధమున అణచివేయబడును. సామాన్య ప్రజలు ఎట్టిఆయుధములు ధరింపకూడదు. ఇందులకు విరుద్ధముగ ప్రవర్తించువారు ఎట్టివిచారణ లేకయే చంపబడెదరు. యంత్రాగారములను ధ్వంసమొనర్చువారికి, స్టేషనులను నిరోధించువారికి, మరణదండనలు విధింపబడును. జర్మని అధికారుల పోస్టర్లను చించువారికి కఠినమగు శిక్షలు విధింపబడును.

మిత్రమండలి అభయము

స్టాకుహోం, ఏప్రిలు 13:—

త్వరలో కావలసినంత సహాయము పంపబడునని యు, బ్రిటను ఫ్రాన్సు సైనికులు త్వరలోనే నార్వే చేరగలరని యు అభయమొసగుచు బ్రిటను ఫ్రాన్సుప్రభుత్వములు నార్వేప్రభుత్వమునకు సందేశముల నంపిరి.

బ్రిటిష్ సేనాని ప్రకటన

లండను, ఏప్రిలు 13:—

త్వరలోనే మిత్రమండలిసహాయము నార్వేకు చేరగలదని యు, అందుచే ధైర్యము వదలకూడదని నార్వేప్రజలను ప్రోత్సహించుచు లండనునుండి ఒకబ్రిటిషుసేనాని బ్రాడ్‌కాస్టుద్వారా ఈ క్రింది ప్రకటన గావించిరి:—

జర్మనిసేనలు ముందుకు నడువకుండునట్లు నార్వేప్రజలు ప్రతిఘటింపవలెను. జర్మనిసేనలు నావలు విమానముల జాడలగురించి తమకు తెలియవచ్చు వివరమును వెంటనే సమీపమున నుండు నార్వే సైనిక కేంద్రమునకు గాని బ్రిటను సైనిక కేంద్రమునకు గాని తెలుపవలెను. శత్రు సేనల స్వాధీనమైన ప్రదేశములలోని టెలిఫోను తీగలను తెగగొట్టవలెను. రోడ్లకు అడ్డముగ చెట్లను పడగొట్టి బ్రిడ్జీలను ధ్వంసమొనర్చి, ప్రయాణ సౌకర్యములు లేకుండునట్లు చేసి జర్మని సేనల దాడిని ప్రతిఘటింపవలెను అవసరమైనచో రైలు మార్గములను కూడ ధ్వంసమొనర్చవలెను."

ఆస్లోలో ఆహారపదార్థముల కంట్రోలు

బర్లిను, ఏప్రిలు 13:—

ఆస్లోనగరమున ఆహారపదార్థముల సప్లయిల విషయమున కంట్రోలు విధానము అమలునందుంచబడినదని యు, ఆహారపదార్థముల ధరలు పెరుగకుండునట్లు తీసుకట్టుదిట్టములు గావింపబడినవని యు ఒక అధికార ప్రకటన గావింపబడినది.

నార్వేలో శత్రులపై బ్రిటిషువిమానముల దాడి

జర్మను విమానములు పడగొట్టబడుట

జర్మను వ్యూహముల కనిపెట్టివచ్చుట

లండను, ఏప్రిల్ 13:—

నేటి మధ్యాహ్నము 1 గంటకు బ్రిటిషు నౌకామంత్రి కార్యాలయమువా రిటుల ప్రకటించిరి.

నార్వేసముద్ర ప్రాంతములలో శత్రు నిలయములను బ్రిటిషు నౌకాదళమును, విమానదళమును ఎదిర్చి నిర్మూలించుచునే యున్నవి. నిన్నటిదినమున బ్రిటిషు విమానములు, శత్రు యుద్ధనౌకలపైనికులను సరకులను తీసుకొని వెళ్లుచున్న నౌకలను ఎదిర్చి బాంబులు వేసెను. మందుగుండు సామానుల గిడ్డంగియొకటి ప్రేల్చివేయబడెను. మోటారు టార్పెడోబోటు మరఫిరంగి గుండ్లతో తూట్లుపడగొట్టబడెను. వాతావరణ పరిస్థితులు విమాన ప్రయాణములకు అంతగ అనుకూలముగ లేవు. బ్రిటిషు విమానములలో నొకటి, ఒకదీవికి సమీపమున పట్టుదప్పి దిగిపోవలసి వచ్చెను. మిగిలినవి సురక్షితముగ తిరిగివచ్చెను.

నిన్నటిదినమున స్కాట్లండుతీరమునుండి ఒక బ్రిటిషువిమానము బయలుదేరి, నార్వేపైన చాల మైళ్లదూరము విహరించి అచటి విమానములు కనిపెట్టి వచ్చెను. నార్వేలో 50 మైళ్ల తీరప్రాంతమునగల ప్రతిప్రదేశమునందును జర్మను సైనిక వ్యూహములను రేవులందలి యుద్ధనౌకలను వర్తకనౌకలను వాని ప్రమాణములను అన్నిటిని గమనించి వచ్చెను.

ఈవిమానము తనపనిని ముగించుకొని తిరిగివచ్చుచుండగా తుదిప్రదేశమున మాటుపెట్టబడియున్న మరఫిరంగులనుండి అగ్నిగోళములాక్రమించి వచ్చి పైబడెను. కాని వానిలో కొన్ని గుండ్లుమాత్రము విమానమునకు తగిలెను. పైలటుకు తలపైన గాయములయ్యెను. కాని, అతడు వానిని లక్ష్యపెట్టక, ఆగుండ్లబారినుండి తప్పించుకొనుటకుగాని మబ్బులలోనికెగసి గమన వేగమును హెచ్చించి ఇంటిత్రోవ పట్టెను. ఈలోగా ఒక ఇంజనుకు నూనెలేక ఆగిపోయెను. ఆప్పటికింకను ఇంగ్లాండు 800 మైళ్లదూరముండినను అయిన, ఆపైలాను కుడు ఒక్క ఇంజనుతోనే, విమానమును నడపుకొనుచు, సురక్షితముగ బ్రిటిషుతీరమునకు వచ్చి చేరెను. (రూటరు)

స్టావెంగరుపై బాంబులు

లండను, ఏప్రిలు 13:—

బ్రిటిషు విమానములు కొన్ని నేడుదయము నార్వేపైకెజని, స్టావెంగరునగరమునందలి విమానాశ్రయముపై చాల బాంబులు వేసెను. అచ్చట విమానాలయములలో చాల శిథిలమై పోయెను. కొందరు పనివారిచే మరమ్మతు చేయబడుచున్న ఒకవిమానము శిథిలపరుపబడెను.

శత్రువిమాన మొకటి, బ్రిటిషువిమానములలో నొకదానిని యెదర్చి చాల దగ్గరకువచ్చి ఫిరంగుల ప్రేల్చదొడగెను. కాని బ్రిటిషువైమానికులు పనుకభాగమున గల తమ ఫిరంగిని తీవ్రముగ నుపయోగించిరి. ఆదెబ్బలతో శత్రువిమానము అగ్నిజ్వాలలతో నేలగూలెను. (రూటరు)

రైలుస్టేషనుపై బాంబులు వేసిరి

బ్రిటిషువారిపై జర్మను ఆరోపణ

లండను, ఏప్రిలు 13:—

నెయింటు ఫ్లాన్సింగ్ హోల్ట్రీనువద్ద, బ్రిటిషువిమానములు రైలుస్టేషనుపై బాంబులు వేసినని, జర్మనులు తమ రేడియోస్టేషనునుండి మరల ప్రకటించిరి. ఈ వార్త అసత్యమని బ్రిటిషుప్రభుత్వమువా రిరువురొక్కమారు గుండించిరి.

అయినను, జర్మనులు తిరిగి ఆ యారోపణము గావించుచు "స్త్రీలపైనను, పిల్లలపైనను" తాను యుద్ధము సాగింపననిహిట్లరుచేత స్టానులో గావించిన ప్రకటన నుదహరించి జర్మనులా వాగ్దానమునింతవరకు నిలుపుకొనిరనియు, అటులగాక బ్రిటిషువారు మరియొకవిధముగ వ్యవహరించుచో దాని కనుసరణముగ ప్రవర్తించుటకు జర్మనులు సిద్ధముగ నుండిరనియు, రేడియోలో దెలుపబడెను.

నార్వికువద్ద గొప్పనౌకాపోరాటము

7 జర్మను డిస్ట్రాయరులు ముంచివేయబడెను

1000 జర్మనులు మరణించిరి

3 బ్రిటిషు డిస్ట్రాయరులకు దెబ్బలు

లండను, ఏప్రిలు 14:—

నేడు నార్విసునద్ద బ్రిటిషు యుద్ధనౌకలకును, జర్మను యుద్ధనౌకలకును జరిగిన పోరాటమునందు 7 జర్మను డిస్ట్రాయరులు ముంచివేయబడెనని బ్రిటిషు నౌకాదళశాఖవారు ప్రకటించిరి. బ్రిటిషునౌకలలో మూడు డిస్ట్రాయరులకు దెబ్బలు తగిలెను. బ్రిటిషునౌకలకు గల్గిన జననష్ట మత్యల్పము. జర్మనులకు గల్గిన జననష్టమును నిర్ణయించుటకు వీలులేదు. కాని 7 డిస్ట్రాయరులలోను వెయ్యిమందికి తక్కువ గాకుండ సైనికులుందురు.

గత బుధవారమునాడు బ్రిటిషు డిస్ట్రాయరు నౌకాదళమొకటి నార్విసునందలి జర్మనునౌకల నెదిర్చి పోరాడియుండెను. బ్రిటిషునౌక లప్పటి నుండియు నార్విసు పరిసరములయందే కాపలా కాయుచు, జర్మనునౌకలు వెలుపలకు రాకుండ నిరోధించుచుండెను.

నేడుదయము "వార్‌స్పయిటు" అను పేరుగల పెద్ద బ్రిటిషు యుద్ధనావ, చాల డిస్ట్రాయరు నౌకలను విమానములను, మందు గనులను వేవిధేయం నౌకలను వెంట బెట్టుకొని వెళ్లి నార్విసు రేవు నరెదున్న జర్మను నౌకలను ఎదిర్చి నిర్మూలించుటకు లోపలకు చొచ్చుకొని వెళ్లెను. అక్కడ నున్న జర్మను డిస్ట్రాయరులలో కొన్ని ఇనివరకే చాల దెబ్బలు తిని శిథిలావస్థయందుండి, నార్విసు రేవులో తలదాచుకొనియుండెను. బ్రిటిషు నౌకలు వానిని, సముద్రతీరమున వెలకొల్పు కొనియున్న శతఘ్నిల బాటరీలను యెదిర్చెను. ప్రధాన సేనానియగు వైసు అడ్మిరల్ వైటువర్తుగారు "వాల్‌స్పయిటు" నౌకపై తిన పతాకమును ప్రతిష్ఠించుకొని స్వయముగ యుద్ధమును నడపించెను.

వైటువర్తుగారి నుండి వచ్చిన వార్తలను బట్టి ఈ యుద్ధము బ్రిటిషువారికి చాల విజయప్రదముగ ముగిసెను.

ఈయుద్ధమున శత్రువులంత చురుకుగ పోరాడలేదు. రేవునందు శత్రువులు ఎక్కువ పెట్టియుంచుకొనిన హాలిట్జర్లుఫిరంగి "కోపక్" అను బ్రిటిషు నౌక వదలిన గుండ్లచే పూర్తిగ శిథిలపరుపబడెను. నార్విసువద్దనున్న సముద్రతీరంపరయందు నాలుగు జర్మనుడిస్ట్రాయరులు ముంచివేయబడెను. మరి మూడు జర్మనుడిస్ట్రాయరులు రొంచాప్రాంతపు సముద్రతీరంపరలోనికి యెనుకకు పారిపోయెను. ఇది నార్విసునగరమునకు సుమారు 8 మైళ్లపొడుగున నున్నది. బ్రిటిషునౌక లంతటితో నాగక, శత్రునౌకలను వెంబడించి లోనికిపోయి నిలువరించి, ఫిరంగిగుండ్లతో తూట్లుపడగొట్టి వానిని ముంచివేసెను.

పై ప్రకటనను గావించుసమయమున కింకను, నార్విసుపట్టణమందలి పరిస్థితుల గురించిన వివరములు సరిగ దెలియవు. నగరమునుండి అనేకమంది ప్రజలు గుంపులుగుంపులుగా, పరిసరములనున్న కొండలకును, అరణ్యములకును పారిపోవుచుండిరి. బహుశా వీరు జర్మను సైనికులై యుందురు వీరిని గురించి ఇంకను వివరములు దెలియవలసియున్నది.

బ్రిటిషువారుగూడ కొంతినష్టము పొందకుండ నీవీరు శత్రునౌకలను ముంచగలుగ లేరు. ఈ పోరాటమున మూడు బ్రిటిషు డిస్ట్రాయరులకు దెబ్బలుతగిలెను. కాని ఆదెబ్బలంతి ప్రమాదకరమైనవిగావు. బ్రిటిషు నౌకలకు గల్గిన జననష్ట మత్యల్పము. ముంచబడిన 7 డిస్ట్రాయరులలో 1000మంది జర్మనుసైనికులైన నుందురు.

ఈ మహావిజయమునకు అభినందించుచు బ్రిటిషు నౌకామంత్రివర్గమువారు, ప్రధానసేనానియగు అడ్మిరల్ సర్ చార్లస్‌పాట్రిగారికి వైసుఅడ్మిరల్ వైటువర్తుగారికి అభినందనముల నంపి, వారు గన్పరచిన నౌకాసామర్థ్యమును, సైన్య సాహసములను ప్రశంసించిరి. ఈపోరాటపు సంగతి తుదిగ నార్విసుప్రాంతపరిస్థితులు మిత్రమండలికి అనుకూలమయ్యెను. ఇంకనునౌకా పోరాటములు సాగుచున్నవి. (రూటరు)

నార్వేతీరప్రాంతములలో 20 పరాసు యుద్ధనౌకలు

పారిస్, ఏప్రిలు 13:—

నార్వేతీర సముద్రములయందు 20 పరాసు యుద్ధనౌకలు బ్రిటిషు నౌకాదళముతో కలసిపని చేయుచున్నవని ప్రకటింపబడెను. (రూటరు)

నార్విసుపై బ్రిటిషు విమానముల దాడి

బర్లిన్, ఏప్రిలు 13:—

బ్రిటిషు విమానములు నిన్న మధ్యాహ్నము నార్విసుపట్టణమును హార్బరును ఎదిర్చి చాల బాంబులు వేసెనని యు, కాని ఆ బాంబులన్ని యును గూడ సరి తప్పిపోయెనని యు జర్మను వార్త దెలుపుచున్నది. (రూటరు)

జర్మనీకి రష్యాసహాయము నిరాకరించెను

మర్‌మన్‌స్కు-లెనిన్‌గ్రాడురైల్వే నుపయోగించుకొన వీలులేదు

స్టాక్‌హోం, ఏప్రిలు 13 —

మాస్కోయందలి జర్మను రాయబారి, సోవియటు ప్రభుత్వమువారిని కలసికొని, మర్‌మన్‌స్కు రేవును (ఆర్కిటిక్కు సముద్రమున రష్యా రేవు) లెనిన్‌గ్రాడునుండి మర్‌మన్‌స్కుకు వెళ్లు రైలుమార్గములు జర్మను సైన్యములను చేరవేసుకొనుట కుపయోగించుకొనుటకు అనుమతి నొసగవలెనని గోరిరని—విక్టోరియా యందలి కాకాస్ పట్టణమునందలి విదేశరాష్ట్ర బ్లాడెటు పత్రికకు అంతిమాగ్రహ నిచ్చెను. ఉత్తర దేశములు సంగ్రామమున తాము తటస్థముగ నుండదలచితిమని యు, అందుచే జర్మను కోరిక నంగీకరింపజాలమని యు సోవియటులు నిరాకరించినటుల దెలియుచున్నది. (రూటరు)

నార్వే యుద్ధ నౌకలు

జర్మనులు స్వాధీనపరచుకొని ఉపయోగించుచుండుట

బర్లిన్, ఏప్రిలు 13:—

జర్మనులచే నాక్రమింపబడిన నార్వేతీరపు రేవులందుగల నార్వే యుద్ధనౌకలనన్నిటిని జర్మను నౌకాదళాధికారులు స్వాధీనపరచుకొని, వానియందు జర్మను నావికులనుంచి ఉపయోగించుచుండిరని, జర్మను అధికారులు ప్రకటించిరి. (రూటరు)

మోటారుషిప్పు ముంచబడెను

ఫ్లషింగు, ఏప్రిలు 13:—

"నెలాసీలాసా" అను మోటారునౌక (2197) బ్రిటిషు తీరమున మందుగనికి తగిలి మునిగిపోయెను. (రూటరు)

జర్మను ట్రాన్సుపోర్టునౌకముంచబడెను

స్టాకుహోం, ఏప్రిలు 13:—

డ్రాగ్ అను నార్వేయుద్ధనౌకాధికారి డాగె సాండువద్ద సప్లయిలను దచ్చుచున్న ఒక జర్మను నౌకను ముంచివేసితిమని బ్రిటిషు నౌకాదళ ద్వారా దెలియజేసెను. ఈనౌక స్కాపాఫ్లోలో బ్రిటిషు నౌకాదళము చేరెను. (రూటరు)

ఆస్లోలో నార్వేయులు

ఎలెక్ట్రికుప్లాంటును ధ్వంసమొనర్చిరి

ఆస్లో, ఏప్రిలు 13:—

ఆస్లోపట్టణ సమీపమున్న విద్యుదుత్పత్తి యంత్రశాల ప్రేల్చివేయబడెను. అందుచే నేడుదయము నుండియు ఆస్లోనగరమంతయు విద్యుచ్ఛక్తిలేక నిరాధారమైయున్నది. నార్వేసైన్యములు టెలిగ్రాఫుతీగలను, టెలిఫోనుతీగలను తెగగొట్టెను. అందుచే ఇతరప్రాంతములతో నుత్తరప్రత్యుత్తరములు ఆగిపోయెను. నార్వేయులతో జరిగిన పోరాటములందు చాలమంది జర్మను సైనికులు హతులయిరి. (రూటరు)

కష్టములకు గురియైన నార్వేరాజు

నాలుగుదినములు నిద్రయే లేదు

హాకనురాజుగారి అనుభవములు

నార్వేరాజు హాకనుగారు-అనుభవించుచున్న కష్టముల గురించి డాగ్ బ్లాడెటు పత్రిక ఈక్రింది వివరములను ప్రకటించినది:—

ఎట్టి కష్టములు సంభవించినను, ఎంతటి అపాయము నెదుర్కొన వలసివచ్చినను నార్వేదేశము నందుండ హాకనురాజుగారు శపథము గావించిరి. ఎన్నియో శ్రమలకు కష్టములకు గురియైన రాజుగారు ఉపదేశము చూపక శాంతముగనే పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచున్నారు. మంగళవారమునాడు ఆస్లోనగరము వదలివది మొదలు తాను నిద్రింపలేదనియు, తుదకు తిన పాదరక్షలను వదలుటకు కూడ వ్యవధిలేకుండె నని యు రాజుగారు తెలిపిరి. ఒకచోట శత్రువిమానము నుండివేయబడిన బాంబులు నాలుగు రాజుగారికి సమీపమున పడెను.

జార్జిరాజు సందేశము

లండను, ఏప్రిలు 13:—

జార్జిరాజు నార్వేరాజుగారికి ఈక్రిందిసందేశము పంపిరి:—

జర్మనీ క్రూరము ఘటితముగ యుద్ధము మీ దేశమునకు వ్యాపించినది. మీరు మీప్రజలు ఈ సందర్భమున ప్రకటించిన ధైర్యసాహసములు గాంభీర్యము బ్రిటిషు ప్రజలకు అచ్చెరువుకలుగజేసినది. బ్రిటను ఫ్రాన్సు ప్రభుత్వములు మీకు అన్నివిధముల సహాయపడ తీర్మానించుకొనినవి నార్వేప్రజలతో మిత్రమండలి రాజ్యముల సేనలు కలసి యుద్ధము సాగించి జర్మనిదౌష్ట్యమునకు తగు ప్రతీకారము సలుపగలరు.

నార్వేపై నాజీలదాడి

రూజ్‌వాల్టు ఖండన

వాషింగటను, ఏప్రిల్ 14:—

నార్వే డెన్మార్కులపై జర్మనిసేనలు దండెత్తుటను గురించి అధ్యక్షుడు రూజ్‌వాల్టుగారు ఈ క్రిందిప్రకటన గావించిరి:—

ఇటీవల జరిగిన దండయాత్రల సందర్భమున పైనికబలముతో ఇట్టి కార్యములను జరుపుటను అమెరికాప్రభుత్వము వారు తీవ్రముగ ఖండించియుండిరి. ఈఅధ్యాయము జర్మనిప్రభుత్వమువారు జరిపినచర్యనుబూని తీవ్రముగ ఖండింపవలసియున్నది. నాగరికత నిలచియుండవలయుననిన చిన్నరాజ్యముల స్వాతంత్ర్యహక్కుల చుట్టుప్రక్కలనుండు బలవంత రాజ్యములు గౌరవించుట అవసరము.

హాల్టెన్ పద్ద

జర్మను లాకస్మికముగ పైబడుట

స్టాకుహోం, ఏప్రిలు 13:—

ఆస్లోకు ఉత్తరపుపైపున నార్వేసైన్యములు జర్మనులనెదిర్చి నిలువరించుచున్నవి. కాని పైరుతిమూలనున్న హాల్టెన్ వద్ద జర్మను పైనికదళములు ఆకస్మికముగ నార్వేయులపైబడి ఆక్రమించెను. ఇచటకు వచ్చిన జర్మను పైన్యములలో కొన్ని "మాస్"నుండి దక్షిణముగా వచ్చినవి. మరికొన్ని క్రొత్తగా స్కీబర్గునందు దిగివచ్చిన జర్మను పైన్యములు. మాస్‌నుండి జర్మనులు ఆస్కీం ప్రాంతమునకు ఆక్రమించుచున్నారు. ఇచట ఉభయపక్షములకు తీవ్రమగపోరాటము జరుగుచున్నది. జర్మను పైన్యము లిచట గ్లోమెన్‌నదిని దాటుచుండగా నార్వేయులు వంతెనమందు గుండుతో ప్రేల్చివేసిరి.

కాంగ్స్‌లింగరునాక్రమించుప్రయత్నము

మిగిలిన జర్మనుపైన్యములు కాంగ్స్‌లింగరు వైపునకు శీఘ్రగతిని కృతనిశ్చయముతో ముందుకుసెట్టుకొనిపోవుచున్నవి. జర్మను మోటారుపైన్యములు గతరాత్రి నార్వాంతముకు వచ్చిచేరెను. నార్వేయులు ఈప్రాంతమున జర్మనులను తీవ్రముగ నిరోధించుచున్నారు.

నార్వికునకు క్రొత్తజర్మను పైన్యములు

బర్లిను, ఏప్రిలు 13:—

గతరాత్రి మరికొన్ని క్రొత్తజర్మనుపైన్యములు నార్వికునకు వచ్చిచేరెనని స్టాకుహోం వార్త తెలుపుచున్నది.

ట్రాంఢీం ప్రశాంతముగ నున్నది

స్టాకుహోం, ఏప్రిలు 13:—

ట్రాంఢీం పట్టణమంతయు ప్రశాంతముగనే యున్నదని అచటనుండి వచ్చినప్రయాణికుల వలన తెలియుచున్నది. జర్మను యుద్ధనౌక లెవ్వియు రేవులో లేవని వారు చెప్పుచున్నారు. రెండు జర్మను డిస్ట్రాయరులు ఎసువకు వెళ్లి, రేవు గరువనుండున్నవని తెలియుచున్నది.

జర్మనులు ట్రాంఢీం రేవు నాక్రమించిన విధము

ట్రాంఢీంరేవునకు ముందుననున్న ఆర్టెనిస్ కోటలను జర్మను నౌక లెటులదాటి లోనికిప్రవేశింపగలిగెనో, ఇచట నొకవార్తాపత్రిక ప్రకటించుచున్నది. మొదట నాకొటయందలి పైన్యములు జర్మను నౌకలనెదుర్చుచు పోరాడుచున్నవట. ఇంతలో, క్విస్లింగుగారి క్రొత్త ప్రభుత్వమునుండి యుద్ధము మానవలసినదని వార్తవచ్చెనట. ఆ వార్తను నమ్మవలదని అసలు ప్రభుత్వమునుండి ఉత్తరువు వచ్చువరికి జర్మనిలోనికిప్రవేశించి ఆక్రమించిరట.

(రూటరు)

నార్వేలో భయంకర పోరాటము

జర్మనులకుక్రొత్తసహాయము

ఆస్లోలో ఎలెక్ట్రిసిటీ యంత్రాలయం ప్రేల్చివేయబడెను

బర్లిన్, ఏప్రిలు 13:—

జర్మను పైనికాధికారు లిటులప్రకటించిరి:- నిన్న నార్వేలోనిజర్మను పైన్యములకు మరికొంత పైనికసహాయము చేరను. దానితో నార్వేయందన్నిప్రాంతములలోను జర్మనుల పట్టు మరింత బలపడెను.

బ్రిటిషు పైన్యములు నేడు నార్వేతీరమునకు దిగుటకు ఎచటను ప్రయత్నింపలేదు.

జర్మను పైన్యములు ఉత్తరముగ ఆక్రమించుచున్నవి

జర్మను పైన్యములు క్రిస్టియన్‌సాండునుండి, ఆట్టెరానదిమీదుగా ఉత్తరముగా పైకెజని, 20 మైళ్లదూరమున గల హెగెల్యాండును ఆక్రమించెనని జర్మను వార్తలు తెలుపుచున్నవి.

నార్వే పైన్యములు జర్మనుల నిలువరించుచున్నవి

స్టాకుహోం, ఏప్రిలు 14:—

నార్వేపైన్యములు అనేక ప్రదేశములందు శత్రువులనెదిర్చి భయంకరముగ పోరాడుచున్నవని ఇచటకు వచ్చినవార్తలవలన తెలియుచున్నది. హాల్డెన్ పట్టణమునకు వాయవ్యమూలగా 11 మైళ్లదూరమునగల స్కీబర్గునందున్న జర్మను పైన్యములకు మరికొంత క్రొత్తపైనిక సహాయము వచ్చిచేరెను. అయినను, ఈ సరిహద్దుపట్టణమింకను నార్వేపైన్యములచే స్వాధీనమునే యున్నది. సమీపమునున్న ప్రెడరిక్ స్టాడ్లు కోటపైన నార్వేపతాకమే ఇంకను ఎగురుచున్నది.

ఆ పట్టణమునకు ఉత్తరమున గసార్‌ఫ్యుబర్గునందు వీధులలో నభయపక్షముల తీవ్రమగ పోరాటము సాగుచున్నది. రేకెస్టాడ్ వద్ద జరిగిన పోరాటములో నార్వేపైన్యములకు కొంత జయములభించినటుల జలియుచున్నది.

మిగిలిన రంగములలో గూడ నార్వేపైన్యములు తమ స్థానములను నిలుపుకొనగల్గుచున్నవి.

కోంస్బర్గుంజరు పట్టణమును జర్మనులు ఎరిచ్చెదరని అనుకొనుచున్నారు. కాని ఇంతవరకు అట్టిదేదియు జరుగలేదు. (రూటరు)

నార్వియుల పోరాటమునకు ఆస్లోప్రాంతమునగల అనుకూలము

లండను, ఏప్రిలు 13:—

ఆస్లోప్రాంతమున నార్వేపైన్యములకు జర్మను పైనికులకు జరుగుచున్న పోరాటమునకు ఇవ మిద్ధమని ఒకరంగము గన్పింపదు. ఆస్లో ఉత్తరముగా 50 మైళ్ల దూరమునన్న మోఫా పరన్నునుండి, ఆస్లోకు తూర్పున కొలది మైళ్ల దూరమున మాత్రమేయున్న విలిస్ట్రాం పట్టణము వరకును, గల ప్రాంతమున అచ్చటచ్చట మాత్రము, ఉభయ పక్షములకును పోరాటములు జరుగుచున్నవి. విలిస్ట్రాం ఇంకను జర్మనుల స్వాధీనమునకేయున్నది. ఇట్టి స్పష్టమగ పరిస్థితులలో పైనికస్థితిని ఇదమిత్థమని చెప్పుటకు వీలులేదు. ఆస్లో నార్వే ప్రభుత్వంవారు దేశమున పైన్యముల సమీకరించుచుండగా, కొలదిపైన్యములతో జర్మనుల నిరోధించుటకు ఆస్లోప్రాంతపు పైసర్గిక పరిస్థితులు చాల అనుకూలముగ నున్నవి, అని రూటరు మిలిటరీవిలేఖరి తెలుపుచున్నాడు.

మదరాసు అస్సెంబ్లీకి బై ఎలెక్షనులు లేవు

మదరాసు, ఏప్రిలు 13:—

యాకూబ్ హుస్సేన్‌గారి మరణముచే మదరాసు అస్సెంబ్లీలో ఖాళీయైన స్థానమునకు ఇపుడు ఎన్నికలు జరుపబడవని ప్రభుత్వమువారు ప్రకటించిరి. ఎస్. ఇ. రంగనాథంగారి రాజీనామాచే మదరాసు కౌన్సిలునం దేర్పడిన ఖాళీకి గూడ ప్రస్తుతం ఎన్నికలు జరుపబడవు.

గౌ. వి. రామదాసు పంతులుగారు

సత్యాగ్రహ ప్రమాణ పత్రముపై సంతకము చేయుట

మదరాసు, ఏప్రిలు 14:—

స్టేటు కౌన్సిలులో కాంగ్రెసు పక్షనాయకులగు గౌ॥ నేమవరపు రామదాసుపంతులుగారు సత్యాగ్రహ ప్రమాణముపై సంతకమొనర్చిరి.

మలయానుండి భారతీయ ప్రతినిధి

కార్మికులను పరామర్శించుటకు సంతోషము

ఇండియా ప్రభుత్వముతో మాట్లాడుదురు

మద్రాసు, ఏప్రిలు 13:—

"మలయాలోని భారతీయ కార్మికులు అష్టకష్టములనుభవించుచున్నారు గనుక కార్మికులను ఇండియానుండి ఇక పంపకుండుటకు ఇండియా ప్రభుత్వంవారు చేసిన నిర్ణయము చాలా సమంజసముగానున్నదని మలయా భారతీయులు హర్షించుచున్నారు" అని ఇక్కడికి దయచేసిన రామకృష్ణపిళ్లగారు చెప్పిరి. మలయా గవర్నరుతో వీరు ఆరుసార్లు అక్కడి భారతీయుల స్థితిగతులను గురించి మాట్లాడిరి. వీరు ఇండియా ప్రభుత్వంవారితో ఈ సంగతిని గురించి ముచ్చటించగలరు. (అ. ప్రె)

గౌ. వి. రామదాసు పంతులుగారు

సత్యాగ్రహ ప్రమాణ పత్రముపై సంతకము చేయుట

మదరాసు, ఏప్రిలు 14:—

స్టేటు కౌన్సిలులో కాంగ్రెసు పక్షనాయకులగు గౌ॥ నేమవరపు రామదాసుపంతులుగారు సత్యాగ్రహ ప్రమాణముపై సంతకమొనర్చిరి.

మలయానుండి భారతీయ ప్రతినిధి

కార్మికులను పరామర్శించుటకు సంతోషము

ఇండియా ప్రభుత్వముతో మాట్లాడుదురు

మద్రాసు, ఏప్రిలు 13:—

"మలయాలోని భారతీయ కార్మికులు అష్టకష్టములనుభవించుచున్నారు గనుక కార్మికులను ఇండియానుండి ఇక పంపకుండుటకు ఇండియా ప్రభుత్వంవారు చేసిన నిర్ణయము చాలా సమంజసముగానున్నదని మలయా భారతీయులు హర్షించుచున్నారు" అని ఇక్కడికి దయచేసిన రామకృష్ణపిళ్లగారు చెప్పిరి. మలయా గవర్నరుతో వీరు ఆరుసార్లు అక్కడి భారతీయుల స్థితిగతులను గురించి మాట్లాడిరి. వీరు ఇండియా ప్రభుత్వంవారితో ఈ సంగతిని గురించి ముచ్చటించగలరు. (అ. ప్రె)

పశ్చిమ యుద్ధరంగము

ఉభయసేనలకు సంఘర్షణము

బ్రిటను పైమానికుల సాహసము

పారిస్, ఏప్రిలు 13:—

నేటిదినము పశ్చిమ యుద్ధరంగమున అచ్చటచ్చట ఉభయపక్షముల పైనికులకు సంఘర్షణము జరిగినది. కాని ఈ సంఘర్షణములందు మిత్రమండలి సేనలకే విజయము కలిగినది.

చీకటివేళయందు రైనునది మధ్యనున్న ఒక చిన్న ద్వీపమును స్వాధీనపరచుకొన జర్మని సేనలు ప్రయత్నించినవిగాని మిత్రమండలి సేనలు దాడి చేసి వచ్చిన జర్మనిసేనలను తరుమగొట్టినవి.

ఒకవైమానికుని సాహసము

లండను, ఏప్రిలు 13:—

ఉత్తరసముద్రమున తిరుగుచున్న ఒక బ్రిటిష్ వైమానికుడు ఒక జర్మనియుద్ధనావను చూచి దానిని ఎదిరించెను. వైమానికుడు యుద్ధనావపై కొన్నివందల రౌండ్లు తుపాకిగుండ్లను ప్రేల్చెను. తూలోపుగ ఒక జర్మనివిమానము బ్రిటనువిమానమును ఎదరించెను. బ్రిటిష్‌వైమానికులు జర్మని విమానముపై తుపాకీలుప్రేల్చి శత్రువిమానమును ధ్వంసమొనర్చిరి. ఈపోరాటములో బ్రిటిషు విమానపు పెట్రోలుటాంకి తూటాపడెను. బ్రిటిషువైమానికుడు ధైర్యముపదలక, మిగిలియున్న పెట్రోలుతో తిన్నగ 800 మైళ్లదూరమున నున్న బ్రిటిష్‌నిమానాశ్రయమును సురక్షితముగ చేరెను.

జర్మనినావలు సట్టువడుట

లండను, ఏప్రిలు 13:—

నార్వేసముద్రప్రాంతమున పట్టువడిన నార్డ్లాండు, బ్లాంకెటుబర్గు అను జర్మని నావికాదళమునకుచేరిన రెండునావలు నేటిదినము స్కాట్లండురేవుకు చేర్చబడెను.

మిత్రమండలికి అమెరికా విమానములు

వాషింగటను, ఏప్రిలు 13:—

ప్రత్యేకముగ అమెరికావైమానికశాఖకు గంటకు నాలుగు వందలమైళ్ల వేగముగల విమానములు అమెరికా యంత్రాగారములలో తయారుచేయబడుచున్నవి. ఇట్టి విమానములనే బ్రిటను ఫ్రాన్సు ప్రభుత్వములకు సప్లైచేయువిషయమై ఇటీవల వివాదము జరిగినది. అమెరికా వైమానికశాఖవారుపయోగించుచున్న క్రొత్తరకపు విమానములను బ్రిటను ఫ్రాన్సులకు సప్లైచేయువిషయమై ఎట్టి అభ్యంతరములేదని నిర్ణయించుకొని ఈ విమానముల సప్లైకి ఆర్డర్లనివ్వవచ్చునని అమెరికా యుద్ధశాఖాధికారులు బ్రిటను ఫ్రాన్సు ప్రభుత్వములకు తెలిపిరి.

3వ ధరల సమాలోచక సమావేశం

క్రొత్తఢిల్లి, ఏప్రిలు 13:—

సిమ్లాలో మే 2వ వారము మూడవ ధరల సమాలోచక సమావేశము జరుగును. గతనెలలో ధరలేవిధముగా నున్నది చర్చించి ప్రభుత్వమువారికి తగు సలహాలిచ్చును, ఇట్టి సమావేశములు ప్రతి ఆరునెలల కొకమాటు జరుగుచుండును.

(అ. ప్రె.)

రైల్వేప్రయాణ నిషేధం

దేశరక్షణ నిబంధన

జబ్బల్పూరు, ఏప్రిలు 13:—

ఫలానిప్లేషనుల మధ్య ఫలానివారిని రైలుమీద ప్రయాణముచెయ్యనియ్యరాదు, వారు ప్రయాణముచెయ్యరాదు అని ఉత్తర్వుచేయుటకు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వముల కధికారమిచ్చుచు, దేశరక్షణ చట్టమునకు సంబంధించిన నిబంధనావళి సవరింపబడినది. ఈ ఉత్తర్వుమీరుచో 3 ఏళ్లజైలు జరిమానా విధించుటకు వీలుండును.

(అ. ప్రె.)

కడపటి వార్తలు

బ్రిటిషు క్రూయిజరు ముంచబడెను

ఆంస్టర్డం, ఏప్రిలు 13:—

"యార్క్" అను బ్రిటిషు క్రూయిజరును గత గురువారమునాడు ముంచివేసితిమని జర్మనులు ప్రకటించుచున్నారు.

బ్రిటిషు అధికారులీవార్తను ధృవపరుపలేదు.

బాల్టికులోగూడ బ్రిటిషుమందుగనులు

లండను, ఏప్రిలు 14:—

బ్రిటిషువారు బాల్టికుసముద్రమునం దంతను నేడు మందుగనులను మాటుపెట్టిరి. ఇందువలన జర్మనీ, డెన్మార్కు-దేశములకు బాల్టికు సముద్రమున గల తీరమంతయు మందుగనులమయము చేయబడెను. జర్మనునౌకలు రేవులనుండి బయటకువచ్చుటకు వీలులేదు. (రూటరు)

ఆంధ్రదేశవార్తలు

తెనాలి

ఏప్రిలు 12:—ఈ పట్టణమున క్రొత్తపేటలో జరుగుచున్నవసంత నవరాత్ర్యుత్సవ సందర్భమున నిన్నసాయంకాలము 5 గంటలకు కొప్పూరు సంస్కృతి కాలేజిప్రిన్సిపల్ జటావల్లభుల పురుషోత్తము ఎం. ఏ. గారు "శ్రీరామాయణ ప్రాశస్త్యము" అను నంశమునుగూర్చి ఉపన్యసించిరి. (ఉ. వి.)

సందిగామ

ఏప్రిలు 12:—

అగ్నిప్రమాదము యీగోజు మధ్యాహ్నం 12 గంటలకు సందిగామ దూదవపాలెంలో మహమ్మదీయ వీధిలో షుమారు 60 ఇండ్లు పరశురామప్రతి అయినవి. (ఉ. వి.)

అగ్నిప్రమాదము

విజయనగరం, ఏప్రిల్ 12:—నిన్నటి మధ్యాహ్నము గొడువీధిలో 100 హరిజన ఇండ్లు, 25 మహమ్మదీయ ఇండ్లు కాలిపోయెను. కాలుచుండగా పురపాలకసంఘమువారి నిప్పు ఆర్పు మోటారు వచ్చినది గాని, దురదృష్టవశాత్తు గొట్టము చెడిపోయి ఉపయోగకారి కాకపోయెను. దగ్గరగా నీటికొళాయిలేకపోవుటచే చాల ఇబ్బంది కలుగజేసినది. పట్టణ సంయుక్త కాంగ్రెసు సహాయ కార్యదర్శి (వాడ్డుకాన్సిలరు) శ్రీ కంటుమహంతి సత్యనారాయణగారు కాలిన ఇండ్లవారికి భోజన సదుపాయములు చేసిరి. (స్వ. వి.)

గూడూరు

ఏప్రిలు 12:—శ్రీరామకృష్ణ సినిమాహాలులో 4 గంటలకు విద్యార్థుల సమావేశము జరిగెను. శ్రీ జిల్లాబోర్డు అధ్యక్షులగు కోదండరామరెడ్డిగారును, శ్రీ గోపాలరెడ్డిగారును విచ్చేసిరి. వ్యవస్థాపకులగు గంగాధరరావుగారు శ్రీ రెడ్డిగారికి తమ సంఘోద్దేశములను వెల్లడించిరి. శ్రీ గోపాలరెడ్డిగారు ముచ్చటించును, విద్యార్థులు వేసంగి సెలవులలో ప్రయత్నించిన నిరక్షరాస్యత కొంతవరకు తగ్గునని రి.

బహిరంగసభ

రాత్రి 8 గంటలకు బొడ్డుచవికయొద్ద బహిరంగసభ జరిగెను. ఆ సభలో ప్రస్తుత భారతదేశ క్లిష్టపరిస్థితులనుగురించి మరుపూడు పిచ్చిరెడ్డిగారు మన్నేపల్లి హనుమంతరావుగారు తదితరులు ముచ్చటించిరి. తిరువాళ శ్రీ ఓదూరు హాషీమ్ సాహెబువారు జిల్లా బోర్డు మహమ్మదీయ స్థానమునకు పోటీచేయకుండా యెన్నుకోబడినవారు హిందూ మహమ్మదీయ సమస్యనుగురించి మాట్లాడుచు హిందువులు మహమ్మదీయులు ప్రప్రథమములో తమ మనోభేదములను మరచిపోవలెననిరి.

తాడేపల్లిగూడెం

ఏప్రిల్ 12:—నిన్న ఇచటకు 4 మైళ్ల దూరముననున్న బాదంపూడి గ్రామమున రైల్వేలైనుకు ప్రక్కగానున్న వెంకటి భవంతి పరశురామప్రతి అయినది. నిప్పంటుకొన్న కారణము తెలియదు. ఇంటి యజమానియగు గోజుకృష్ణమాచార్యులుగారు (వర్తకులు) ఆఫీసు వచ్చుటచే నివాసము మార్చిరి. సామగ్రి కాలిపోయెను. నష్టము సుమారు రూ 4000 అంచనా వేసిరి. (స్వ. వి.)

నరసారావుపేట

ఏప్రిల్ 12:— ఇచ్చట జాతీయవార సందర్భమున ఖద్దరు వస్త్రములు పట్టణమున ముఖ్యవీధులందు శ్రీ కోలవెన్నురామ కోటేశ్వరరావుగారి నాయకత్వమున హాకింగు జరుపబడెను.

నరసారావుపేట

ఇచ్చట ప్రస్తుతము మునిసిపల్ కమీషనరుగా పనిచేయుచున్న శ్రీ ఎస్. అంకన్నగారిని గుడివాడ మునిసిపల్ కమీషనరుగా బదిలీ చేసిన సందర్భమున స్థానిక ఆఫీసర్లక్లబ్బువారు శ్రీ అంకన్నగారి గౌరవార్థమై అల్పాహార విందొసగిరి.

గాంధిగారి విగ్రహము

మొన్నటి సాయంత్రము మహాత్మాగాంధిగారి శిలావిగ్రహము యీ పట్టణ ముఖ్యవీధులయందు మంగళవాయిద్యములతో వూరేగింపబడి మునిసిపల్ పార్కులో స్థానిక నగర కాంగ్రెసు కమిటీ సభ్యులచే ప్రతిష్ఠింపబడెను. (స్వ. వి)

చిత్తూరు

ఏప్రిలు 12:—

చిత్తూరుకో ఆపరేటివ్ స్వదేశవస్తు శాల కార్యదర్శి, శ్రీ టి. ఎమ్. భాష్యం, పబ్లిక్ ప్రాసిక్యూటర్, శ్రీ వేంకటరెడ్డిగార్ల కృషివలన నీయూరిలో జాతీయవారమున సుమారు వేయి రూపాయల విలువగల ఖద్దరు వస్త్రములు అమ్మబడినవి.

జిల్లాకోర్టు, సబ్‌కోర్టుల మూత

వేసవికాల విరామమునుసరించి యీయూరి జిల్లాకోర్టు, సబ్‌కోర్టులు, యీ దినమునుంచి జూనునెల 21 వ తేదివరకు మూయబడినవి.

వేసంగి పాఠశాల

5-5-40 తేదినుంచి 20 దినములవరకు కుప్పములో ఆర్థిక, రాజకీయ వేసంగి పాఠశాలను పరుపవలెననియు, పాఠశాల ప్రారంభోత్సవము జరుప శ్రీ, సుభాష్‌చంద్రబోసుగారి నాహ్వానించవలెననియు, పై పాఠశాలలో చేరు విద్యార్థులు 5 రూపులు రుసు మియ్యవలెననిన్ని చిత్తూరు మండల సామ్యవాదులు తీర్మానించిరి. (స్వ. వి)

జాతీయవారం

ఆంధ్ర దేశమంతటను సభలు ఉత్సవములు

పాలకొండ

ఏప్రిలు 10:—జాతీయవారము సందర్భమున 7 తేదీన గేదెల జాలివాయుడుగారి అధ్యక్షతన స్థానిక రైతుల సమావేశమైరి. జాతీయవార ముఖోద్దేశ్యములగూర్చి పట్టణకాంగ్రెసు కార్యదర్శి శ్రీ లింగం నారాయణరావుగారు ఉపన్యసించుచు రాబోవు సత్యాగ్రహసమరములో అవసరపడ ఉద్రేకములు గలుగజేయక ఉపదేశము లాలింపక శ్రీగాంధీగారిబోధ వినువంతవరకు వేచియుండి వారి శాంతిపద్ధతులపై ఆధారపడియుండవలెనని వివరించిరి. (స్వ. వి.)

బాపట్ల

ఏప్రిలు 10:—జాతీయవారసందర్భమున బహిరంగసభ గాంధిచౌకునందు ఏర్పాటు చేయబడెను. శ్రీ చిరువుల వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించిరి. కొల్లా వెంకయ్యగారు జాతీయవారమును గూర్చి ముచ్చటించిరి. శ్రీ భట్టిప్రోలు సూర్యప్రకాశరావుగారు రాజకీయస్థితినిగూర్చి మాటలాడిరి. శ్రీ కొడాలి ఆంజనేయులుగారు యుద్ధమునుగూర్చి, కాంగ్రెస్ దృక్పథమునుగూర్చి మాటలాడుచూ, కాంగ్రెసు తీర్మానమును అందరు ప్రచారము చేయవలెననియు, ఖద్దరుప్రచారము చేయవలెననియు, గాంధిగారు మనమందరము తయారుగా నున్న వెంటనే ఉద్యమమును సాగించరనియు, కాంగ్రెసునందు ఐకమత్యము కావలెననియు నుడివిరి. (స్వ. వి.)

గిద్దలూరు

ఏప్రిలు 10:— కంభము తాలూకాలో పలుప్రదేశములయందు జాతీయవారము అత్యంత జయప్రదముగా జరుపబడుచున్నది. యీనెల 7-వ తేది శ్రీయుత నూరా రామిరెడ్డిగారి అధ్యక్షత్రత్రింద నొక బహిరంగసభ ఆకవీటి గ్రామములో జరుపబడినది. అందు చేగిరెడ్డి బాలిరెడ్డిగారు ఉపన్యసించును, స్వాతంత్ర్య పోరాటములో రైతు కూలీలు తమ కర్తవ్యాన్ని నెరవేర్చుకోవాలని ఉద్బోధించారు. సభలో మందాసా కొల్పుల నరసింహము, నిస్పాక్షిక విచారణ సంఘాన్ని ఏర్పాటు గావించుచు, చనిపోయినవారి కుటుంబాలకు పరిహార మొసంగవలయుననియు, రంగాగారి నిష్కారణనిర్బంధమునకు నిరసనము తెలుపుచు తీర్మానములు గావించిరి.

నిన్నటిదినము శేషనారపుపేట గ్రామములో జి. సత్యంగారి అధ్యక్షత్రత్రింద నొక బహిరంగసభ జరుపబడినది. అందు ఇ. వి. స్వామి, పి. రంగారెడ్డిగార్లు ఉపన్యసించిరి. (స్వ. వి.)

ధర్మవరము

ఏప్రిలు 10:— దాదాపు నాలుగువేలరూప్యములు వెచ్చించి కట్టింపబడిన బౌంక్‌బ్యాంకు నూతన భవనమునకు నిన్న ఉదయము సహకార శాఖ రిజిస్ట్రారు శ్రీ ఎ. వెంకటరామనుగారు ప్రారంభోత్సవ మొనర్చిరి.

స్థానిక కాంగ్రెసుసంఘమువారు నిన్న సమావేశమై యిటీవలనే మరణించిన సి. ఎఫ్. ఆండ్రూస్, యాకూబ్ హుసేన్‌గార్ల మరణమునకు తమ సంతాపమును తెలిపుచ్చుచు, వారి యాత్మశాంతిని గోరుచు తీర్మానము చేసిరి. (స్వ. వి.)

ప్రొద్దుటూరు

ఏప్రిలు 9:—జాతీయవారము సందర్భమున నిన్నటి దినము శ్రీ చెన్నకేశవస్వామి ఆలయము వద్ద కాంగ్రెసు సంఘము వారొక గొప్ప సభ సమావేశపరచిరి. శ్రీ కొప్పరపు సుబ్బయ్యశెట్టిగారు అధ్యక్షతవహించియుండిరి. శ్రీ శెట్టిగారు ప్రకృతము రాజకీయములను గురించి తెలియజేయుచు ఖద్దరును, దేశీయపరిశ్రమను ప్రోత్సాహపరచవలసిన యవసరమును నొక్కి చెప్పెను. ప్రజలకు దేశీయవస్తువులు కొనుటకే మనము పదేశింప వలయునని తెలియజేసిరి. (స్వ. వి.)

వెంకటగిరి

ఏప్రిలు 10:— టవున్ కాంగ్రెసు సంఘమువారి యాజమాన్యమున ఇచట జాతీయవారోత్సవములు జరుగుచున్నవి. నిన్న జండావందనము వద్ద జరిగినసభకు అధ్యక్షత వహించుచు చీళ్ల గురునాథంగారును, వీరం రామనాథంగారును, జాతీయ స్వాతంత్ర్యోద్యమమునుసరించియు, ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో ప్రజల కర్తవ్యమును సరించియు ప్రజలకు వివరించిరి. (ఉ. వి.)

కోటపోలూరు

ఏప్రిలు 10:— నెల్లూరు జిల్లా కోటపోలూరు నందు జాతీయవారోత్సవములు అతివైభవముగ జరుగుచున్నవి. మొన్న జరిగిన బహిరంగసభలో మాచర్ల హనుమంతరావుగారు బద్దపూడి వెంకటనారాయణరెడ్డిగారు కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమమును గురించి ఉపన్యసించుచు మహాత్ముని ఆజ్ఞలకు వేచియుండవలెనని ప్రజలను హెచ్చరించిరి. (ఉ. వి.)

ఏలూరుపాడు, ఏప్రిలు 12:—

మునిసిపల్ భవనమునకు ముందున్న మునిసిపల్ వాటరువర్క్సువద్ద ఎగురుచున్న జాతీయపతాకమును మునిసిపల్ బోర్డు తీర్మానము ననుసరించి తీసివేయబడెను. కాంగ్రెసు కౌన్సిలర్లు చేర్మను కూడ తమ పదవులకు రాజీనామా నిచ్చిరి. (అ. ప్రె.)

సహకారు అల్లర్లు

ఉద్యోగులను బదిలీచేయవలెను

ప్రధానికి విజ్ఞప్తి

సుక్కూరు, ఏప్రిలు 13 —

సుక్కూరులో సాంఘిక సామరస్యశేర్పరచు పద్ధతుల నాలోచించుటకు ప్రధానిగా నేర్పాటుచేసిన ఉభయ సంఘ ప్రతినిధుల సమావేశంలో ప్రభుత్వోద్యోగుల బదిలీ అత్యావశ్యకమనియు, హిందువులు భయముచే స్వగ్రామములకు తిరిగి రాకపోయినచో, ఉచితముగా ఇంకొకచోట వారికి భూములియ్యవలెననియు సూచింపబడెను. (అ. ప్రె)

ఈజిప్టు కొనుగోలు

సప్లయిశాఖ దగ్గరనుండి

క్రొత్తఢిల్లి, ఏప్రిలు 13 —

ఇండియా ప్రభుత్వంవారి సప్లయి శాఖ దగ్గరనుండి రోడ్లువేయుటకు పనికివచ్చు రోలర్లు కాంక్రీటు మిక్సర్లు మెదలైన సామగ్రులను సుమారు 12 లక్షల విలువగల వాటిని కొనుటకు ఈజిప్టు సంసిద్ధత తెలిపెను. ఈ వస్తువులను సప్లయిచేయుటలో సప్లయిశాఖవారికి రాష్ట్రప్రభుత్వములు తోడ్పడుచున్నవి. (అ. ప్రె)

రవీంద్రునిగీతము

విద్యాధికారి అనుమతి

ఏప్రిలు 7 —

పొన్నేరి తాలూకాకు చెందిన మీంజూరు పర్కిలు ఉపాధ్యాయ సంఘ సమావేశము గతవారము 6-4-40 పొన్నేరిరేంజి జూనియర్ డిప్యూటిఇన్సుపెక్టరు ఎ. ఇ. చార్లెసుగారి అధ్యక్షతను మీంజూరుబోర్డు పాఠశాల భవనమున జరిగెను. సమావేశానంతరము మంగళము పాడే సమయములో సుబ్బారెడ్డిపాళెము శ్రీశారదా విద్యాలయ ఉపాధ్యాయులలో నొకరగు ఆర్కాటు అంబికానాథరావు రవీంద్రుని "జనగణమన" అనుగీతాన్ని పాడెను. అధ్యక్షత వహించిన ఇన్సుపెక్టరుగారు యీగీతాన్ని పాడకూడదనిన్నీ, తమ కేమాత్రమదియిష్టము లేదనిన్నీ సెలవిచ్చినారు. అంబికానాథరావు, యిది సాంప్రదాయముగ మీంజూరు సెంటరు యేర్పడినది మొదలు పాడబడుతుండెదనిన్నీ, యింతవరకు వచ్చిన యే అధ్యక్షులుగాని దీనిని నిషేధగీతముగా తలచలేదనిన్నీ కాగా యీవిషయమై తమ యుత్తరువును ఉపసంహరించుకొని మామూలు ప్రకారమే యీగీతానికి అంగీకారము తెలుపవలసిన దనిన్నీ, వేడుకొన్నాడు. ఇన్సుపెక్టరుగారు తామా సభకు అధ్యక్షులు కాబట్టి తమకిష్టములేనికాన్ని పాడడము విషయములో యెవరేమి చెప్పలానికి వీలులేదనిన్నీ, అంబికానాథరావును సభనువిడిచి బయటికి వెళ్లిపోవలసినదనిన్నీ ఆజ్ఞాపించిరి అంబికానాథరావు సభను వదలిబయటవచ్చెను (ఉ. వి.)

18 వ ఆంధ్ర ఆయుర్వేద వైద్యసమ్మేళనము

ఖిమగ్వర డా॥ కైప. సుబ్రహ్మణ్యశర్మగారిట్లు వ్రాయుచున్నారు.

వైద్యసమ్మేళనము మే 19, 20 తేదీలందు నంద్యాలలో జరుపుటకు నిర్ణయింపబడినది. ఖిమగ్రత్న డా॥ ఆచంట లక్ష్మీపతిగా రధ్యక్షతవహించుటకు దయతో అంగీకరించినారు. ప్రారంభకులుగా కెప్టెన్ జి. శ్రీనివాసమూర్తిగారుండునట్లుగా కోరినాము. వారి అంగీకారము త్వరలోనే తెలుస్తుంది.

ఇందుతోపాటు ఔషధప్రదర్శనము జరుగగలదు. డా॥ పి. వి. కృష్ణరావుగారు ఇండియన్ మెడికల్ స్కూలు, మదరాసు, అధ్యక్షులు, కర్నూలుజిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు బి. యే. బి. యల్; ప్రదర్శనమును ప్రారంభించుటకు దయతో అంగీకరించినారు. సమ్మేళనమునకు వచ్చిన ఇరవైవైద్యులకు సందర్భమైన ఇరిగుమాలికలను గుతించిన సందేహములను పోగొట్టవలసియున్నది. దానికై సమర్థులను వైద్యులు అట్టిమాలికలను వీరిని

భీమవరం తాలూకా పంచాయతీల మహాసభ

శ్రీ ప్రకాశం పంతులుగారి అధ్యక్షోపన్యాసము

పంచాయతీ రాజ్యమే నిజమైన స్వరాజ్యము

అధ్యక్షునిగా కాళ్ళానము

(స్వకీయవిలేఖరి)

భీమవరం, ఏప్రిలు 13:—

భీమవరంతాలూకా పంచాయితీల మహాసభాధ్యక్షత వహించుటకు శ్రీ ప్రకాశంపంతులుగారు ఈ వుదయానికే భీమవరంచేరినారు. ఇంకా సభా ప్రారంభకులు శ్రీ మూల్పూరి రంగయ్యగారు, ప్రధానోపన్యాసకులు ఎండు నారాయణరాజుగారు తదితర వక్తలు భీమవరంచేరినారు. ఉదయం కామ్రేడ్ కృత్తివంటి వెంకటేశ్వరరావుగారి ఆధ్వర్యాన బ్యాండుమేళములతో, జాతీయపతాకాలతో వూరంతా నగరసంకీర్తన చేసినారు.

మధ్యాహ్నం 2 గంటలకు భీమవరం టౌన్‌హాలు లో భీమవరం తాలూకా పంచాయితీల మహాసభ జిల్లాలోని కాంగ్రెసు ప్రముఖులు తాలూకాలోని పంచాయితీ ప్రతినిధులు యింకా తదితరులు, సభనలంకరించి యుండగా శ్రీ కొండేపూడి వెంకటచలపతి రావుగారు మాతృభూమిని స్మరణకు తెచ్చే 'వందేమాతరం' గీతమును పాడిన తర్వాత ఆహ్వానసంఘమువారి తరపున అధ్యక్షులకు స్వాగతపత్రము సమర్పించబడినది.

శ్రీయుత్పూరి రంగయ్యగారు, ప. గో. జిల్లా బోర్డు అధ్యక్షులు ప్రారంభోపన్యాసమునందు పంచాయితీబోర్డులు అనాది సిద్ధమైనవనియూ, బ్రిటిషు ప్రభుత్వము పరిపాలన, స్థిరపడిన కొలదీ ఈ పంచాయితీలయొక్క సహజ స్వరూపము మాయమై పోయిందనీ చెప్పారు.

అనంతరం, జయజయ ధ్వానముల కరతాళధ్వనులు మిన్నుముట్టుచుండ అధ్యక్షులు ప్రకాశంగారు తమ గంభీర ఉపన్యాసమును, తమ ఆవేదనోదంతమును, ప్రజల నుండు సభికుల నుండు ముచ్చటించిరి.

అధ్యక్షోపన్యాసము

శ్రీ ప్రకాశంపంతులుగారు రధ్యక్షత వహించుచు నిటుల నుడివిరి.

గ్రామ పంచాయతీల పుట్టు పూర్వోత్తరములు

గ్రామ పంచాయితీల విషయమై చెప్పవలసిన సంగతులు విశేషముగా వున్నవి.

వాటి విషయమై సుమారు 8 సంవత్సరములు నే మంత్రి పదవిలో వుండిన 2 సం॥ 4 మాసములను మంత్రి పదవులు మానివేసిన తరువాత కడచిన ఆరు మాసములలోను యీ గ్రామపంచాయతీల విషయమై నేను ఎల్లప్పుడు ఈ రోజువరకు ప్రచారము చేస్తూనేవున్నాను. నేను స్థాపన చేయదలచిన పంచాయతీ బిల్లు యిప్పుడు అమలులో వుండే పంచాయతీలకు సంబంధించిన చట్టములాంటిది కాదు. నే నుద్దేశించిన గ్రామ పంచాయతీలలో తిండికి, గుడ్డకు, ఆరోగ్యమునకు, విద్యకు, వ్యవసాయమునకు సంబంధించిన యావత్తు పనులకు, తదితర గ్రామ జీతిపనులకు ఎటువంటి లోపము లేకుండా స్వయంపోషణము సమకూర్చి ఏ గ్రామములోని ప్రజలకు ఆ గ్రామములోనే అన్నివిధములైన సౌకర్యములను యిచ్చేటటువంటి పంచాయతీలు కావలెనని నాయొక్క ఆశయము. ఇంతేగాక ఎగ్రామములోని నీటిలు, క్రిమినలు తగాదాలు ఆ గ్రామములో ప్రజలకు ఎట్టి వ్యయ ప్రయాస లేకుండా అతి శీఘ్ర కాలములో న్యాయము పొందునటువంటివిగ వుండవలెనని నా అభిప్రాయము. మరియు దస్తావేజులను రెజిస్టర్ చేయుటకు, భూములకుపట్టాలు యివ్వడమూ మొదలైన కార్యక్రమములు రెవిన్యూ వ్యవహారములు అన్నీకూడ, ఆయా గ్రామములలోనే పరిష్కారము అయ్యేటట్టుగ చేయవలెనని నా కోరిక. ఆయా గ్రామములలోని ఆయకట్టులోవుండే భూములమీద పన్నులు వసూలుచేసి సర్కారుకు యివ్వకపోయిన పన్ను సర్కారుకు చెల్లించి గ్రామములోని ప్రజలకు కావలసిన వాకిళ్ళలను, మనుష్యులకు కావలసిన వైద్యశాలలు, పశువులకు కావలసిన వైద్యశాలలు, గ్రామ సంరక్షణకు కావలసిన పోలీసు బందోబస్తు యీ వత్తు కూడ ప్రజల చేతులలోనే వుండి వారివల్ల యెన్నుకొనబడిన న్యాయమైన పంచాయతీ సభ్యుల ద్వారా గ్రామ ప్రభుత్వము జరుగవలెనని, యిప్పుడు వుండబడుటవంటి రెవిన్యూ ఆఫీసర్లగందరూ మంత్రులతోసహా గ్రామ ప్రభుత్వములను సక్రమముగ నడిపించు జవాబుదారీ వహించి బాధ్యతతో జవాబుదారీతో నడుచుకొను ఆఫీసర్లుగ వుండవలెనని నాయొక్క కోరిక.

కొంతమంది యింగ్లీషువారు ఆంగ్లపండితులైనటువంటివారు Democracy అనేది మనము ఎరగమనిన్నీ, ఎలెక్షను అంటే తెలియదనిన్నీ, వోటు అంటే మన పూర్వీకులు ఎరుగరనిన్నీ, ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులవల్ల పరిపాలన మన పూర్వీకులకుగాని, మనకుగాని తెలియదనిన్నీ, బ్రిటిషువారుతమ ప్రజాప్రభుత్వపు పద్ధతిని మన దేశములో మనకు నేర్పినారనిన్నీ యింకా పూర్తిగ దానిని అమలులో పెట్టుటకు శక్తిలేని గవర్నమని వాదించేటటువంటివారు యింకా వున్నారు. దీనికంతకు కారణము వారు నేర్చుకున్న విద్య సరియైనది కాకపోవుటవలన, వారి చరిత్ర వారు ఎరుగనివారగుటవలనను అటువంటి అభిప్రాయములు నల్లడిచేసేవారున్నారు.

ఈమధ్య నేను మంత్రిపదవిలో వున్నప్పుడు "కంజీవరము" దగ్గర వుండే ఉత్తరమేరుపు అనే గ్రామములో దేవాలయము గోడలమీద శాశ్వతముగ ఎవరూ తుడుచుటకు వీలులేనిమోస్తరుగ ఈపంచాయతీ ప్రభుత్వపు పూర్వపుచరిత్ర వ్రాయబడి వుండుట చూచితిని. యిది అనేక గ్రంథములలో అంతకు పూర్వముకూడ చదివియున్నాను, కాని కాగితముమీద వ్రాయబడిన చరిత్రలు చదవటము ఒకఎత్తు, వెయ్యి సంవత్సరముల క్రిందట ఈ దేవాలయపు గోడమీద వ్రాసిన చరిత్ర చదవటము మరొకఎత్తు ఆరాయిమీద ఏమివ్రాసివున్నదంటే పెద్దయనువచ్చిన ఆడవాండ్రు మగవాండ్రుమరియుగూడ గ్రామములో న్యాయమైనటువంటి మనుష్యులను, పరిపాలనాశక్తి గల్గిన మనుష్యులను 5 గురిని పంచాయితీదారులుగ ఎన్నుకొని, పర్యాధికారములు వారికిచ్చి గ్రామ పరిపాలన పంచాయతీలద్వారా నడిపిస్తూవుండేవారు. ఆరోజులలో ఈరోజులలో వోటువేసే కొగితమునకు బదులుగ తాటాకు ఉపయోగించేవారు. వోటువేసే బాలెటుపెట్టెలకు బదులుగ కుండెల నుపయోగించేవారు. ఉత్తరమేరుపు అనే గ్రామము పెద్దదగుటచేత ఆరు భాగములక్రింద ఏర్పరచి ఆరు కమిటీల ద్వారా పరిపాలన నడిపించుకుంటూ వచ్చినారు. ఆకాలములో పంచాయతీదారులు గ్రామములలోని ప్రజలందరితరపున ఋణము చేయవలసివుంటే ఋణముచేసేవారు; యితరులకు ఋణమునుగాని, దానమునుగాని యివ్వవలసి వచ్చేయెడల అందరితరపున పంచాయతీదారులే చేస్తూవచ్చేవారు.

ఇంగ్లీషువారి రాజ్యస్థాపన అయ్యేముందు యిటువంటి గ్రామపంచాయతీ ప్రభుత్వములు వుండేవి. అవన్నీ నశించిపోయి అన్ని అధికారములు గూడ ప్రజల చేతులనుంచి ముందు గ్రామోద్యోగుల చేతులలోనికి మార్చబడినవి. ఆ గ్రామోద్యోగస్థులు ఇదివరకు పూర్వ ప్రజల అధికారములను గ్రహించి ప్రజలకు సేవ చేసేటటువంటి వాళ్లు. ఈ యింగ్లీషు ప్రభుత్వ విధానము వచ్చిన తరువాత గ్రామోద్యోగస్థులు ప్రజలను మరచిపోయి తమ అధికారము తాము పన్ను వసూలుచేసి చెల్లించేటటువంటి పై అధికారియైన రెవిన్యూ ఇనస్పెక్టరు, అతనికి పై అధికారియైన డెప్యూటీ తహసీలుదారు, అతనికి పై అధికారియైన తహసీలుదారు, అతనికి పై అధికారియైన డెప్యూటీ కలెక్టరు అతనికి పై అధికారియైన సబ్‌కలెక్టరు, అతనికి పై అధికారియైన కలెక్టరు, జిల్లాకలెక్టరు పై అధికారియైన రెవిన్యూ బోర్డుకు, పై అధికారియైన గవర్నరుగారు లేక మంత్రులు వారికి యజమానులని, ప్రజలకు తమకు ఏవిధమైన సంబంధము లేదనిన్నీ, ప్రజలనుండి పన్నులు వసూలుచేసి చెల్లించవలసిన డ్యూటీ తమయందున్నదనీ లేని యెడల ఉద్యోగము పోతుందని అనే అభిప్రాయంతో వుండుటకు ఏర్పడిపోయినటువంటివారు. ఈ పై చెప్పబడిన ప్రభుత్వ పద్ధతిని పెట్టినను అందుకూడా సర్వాధికారము ఒకరిచేతిలోనే చేర్చివారు పైనుంచి వచ్చు పుత్తర్వు ప్రకారము నడవవలసినదేగాని ప్రజలతో ఏవిధమైనటువంటి సంబంధము లేదనేటువంటిసిద్ధాంతము యిప్పుడు వుండెను. దీనిని యింగ్లీషులో Centralised System అంటారు. రెండున్నరసంవత్సరములు మేము మీ తరపున మంత్రులుగ వున్నప్పుడు ఈ Centralised System మార్చగలఅధికారము వున్నప్పటికికూడ బుజినెస్ రూల్సు మార్చలేకపోయినాము. ఆ ప్రాత సిద్ధాంతము క్రిందనే పనిచేయుటకు సావకాశము లేకుండా పోయినది ఇంకా కొంత కాలము ఉద్యోగములో వున్న యెడల యివన్నీకూడ సాధ్యమై వుండునని మా నమ్మకము. కాని మేము ప్రభుత్వములో వున్నప్పుడు ఎట్టి కష్టములు వచ్చినది ఎట్టి ఆటంకములు వచ్చినదీ, ఎందుచేత ఈ స్వల్ప పని పూర్తిచేయలేక పోయినామో యిప్పుడు మీకు చెప్పుట భావ్యముకాదు. చెప్పబోడము. మీ అధికారము మీ చేతులలోనే వున్నది. యివ్వాళ మంత్రులు రాజీనామాలు యిచ్చినప్పటికి మరల మంత్రులను ఏర్పరచుకొను అధికారం మీచేతులలో వున్నది. ఇదివరకు వారు మంత్రులుగవున్నా లేకపోయినా ప్రభుత్వము నడుపుకొను అధికారమున్నదో చేతులలో వున్నది. ఇవ్వాళ రాజీనామా లు యివ్వటము కూడ ప్రజల లాభముకోసం యిచ్చినటువంటి రాజీనామాలేగాని ప్రజలను నష్టపెట్టవలెనని యిచ్చిన రాజీనామాలు కావు. ప్రజలకు అధికారము యిచ్చినటువంటి గాట్టీయస్వాతంత్ర్య అధికారము బహు స్వల్పమైనదగుటచేత, దానికి తగిన బలము జనుక లేకపోవుటచేతను, పేరుకు యిచ్చినామని చెప్పి ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వముకు సంబంధించిన రెండువందలకోట రూపాయలు వసూలు చేసే అధికారము, అంగులోనుంచి జీతములు యిచ్చిపెట్టిన సైన్యము అంతా వారి చేతులలో వుంచుకొను అధికారము యిండియా గవర్నమెంటువారి చేతులలో వుండడముచేత ఆగవర్నమెంటు యింగ్లీషువారు చెప్పినట్టు నడుచును. గనుక మాకు బలము తక్కువని సైన్యము తక్కువని భావించి మాకు చట్టరూపముగ యిచ్చినఅధికారము జర్మనీతో యుద్ధము వచ్చినదనే కారణముబట్టి తిరిగి లాగుకొనుటకు ప్రయత్నము చేసి వుండడంచేత మేము రాజీనామాఇచ్చినాము.

వెంటనే మీ ప్రభుత్వము మీమంత్రులు, ఉద్యోగములోనికి వస్తారని అనుకొనుటకు వీలు లేదు. బహుశా ఈసెలాఖరుకు యింగ్లండులో పార్లమెంటులో జరుగుచర్చ అనంతరము పరిస్థితులను బట్టి కాంగ్రెసు నాయకులు ఎల్లా వుత్తర్వు చేస్తారో మనకు తెలియదు.

మంత్రి పదవులను వదిలిన తరువాత ఆరుగురు సభలలోను నేను చేస్తున్న పని ఏగ్రామములోను పూర్వము వుండే అధికారము లేక పోయిన వప్పటికి, పూర్వము వుండే రెవిన్యూ ఉద్యోగస్థులు లేకపోయి వప్పటికి సామాన్యమైన ప్రజలను తోడ్పాటుచేసికొని ప్రతి జిల్లాలో కూడ కొన్నికొన్ని గ్రామములను తీసుకొని ఏ విధంగా స్వయం పోషణము చేయవచ్చునాయని పరీక్ష చేస్తున్నాను.

ఏలూరు దగ్గర జోన్నపాలెములో గ్రామ పునర్నిర్మాణపు పని జరుగుచున్నది. ఆనంతపురం జిల్లా, తాడిపత్రి తాలూకాలో నాలుగుగ్రామములను తీసుకొని పని ప్రారంభించియున్నాము. ఇంకా యితర జిల్లాలలో కూడ గ్రామోద్ధరణ కార్యక్రమము చేస్తున్నాము. మీరు నన్ను మంత్రిగ ఏర్పరచుకొని వుండుటచేత గవర్నమెంటు రిపోర్టుల ద్వారానూ, యితరంగానూ నేను చేర్చుకొన్న సంగతు లన్నిటినీ ప్రచారము చేస్తూ మీ తరపున ప్రభుత్వము, మంత్రులు లేనప్పటికికూడ మీరే ప్రభుత్వమని భావించుకొని మీగ్రామ పునర్నిర్మాణము మీరతింట మీరు చేసుకొని ఏ గ్రామమునకు ఆ గ్రామమునకు అన్నము గుడ్డ అక్కడనే సంపాదించుకొను ఏర్పాట్లు చేయుటకు నేను, యితర స్నేహితులు పని చేస్తూ వచ్చినాము. మహాత్మాగాంధీగారితో కూడ, మొన్న రాంఘర్ కాంగ్రెసుకు వెళ్ళినప్పుడు యిచ్చట జరిపిస్తూవున్న కార్యక్రమము గురించి కొంతవరకు చెప్పి కొన్ని గ్రామములు తయారుపన తయవాతి వారు స్వయంగావచ్చి ఆ గ్రామములను స్వయంపోషణము అయిన గ్రామములని ప్రకటించ వలసినదిగ కోరినాను వారునూ అంగీకరించిరి.

ఇది బ్రహ్మాండమైన కార్యక్రమమని ప్రజలు గ్రహించుకొని వారంతట వారు కార్యక్రమమును నడిపినయెడల మన రాష్ట్రములోవుండు 50 వేల పైచిలుకు గ్రామములలోవుండు ప్రజలకు అన్నము గుడ్డలభించుట, వయస్సువచ్చిన మగవాండ్రు ఆడవాండ్రు అందరుకూడ ఏ గ్రామములో వుండేటటువంటివారు అక్కడ స్త్రీలకు, బిడ్డలకు సంరక్షణ యిచ్చుకో తగినటువంటి శాంతి సైన్యముగ వుండవలసినది.

ఇంగ్లీషు ప్రభుత్వమువారు రాకపూర్వము ఈ రాష్ట్రములోనూ అందులు కూడ గ్రామములలో వుండేవారు. ఆ కాలములో కొంతమంది జమీందారులుగను, మరికొంతమంది ముఖాసాదార్లుగను, యింకా కొంతమంది ప్రొప్రైటర్లుగను అయిపోయినారు. వారి కిది అంతా ఎట్లు వచ్చినదీవారు చేయవలసినఉద్యోగము యేమిటో మరచిపోయి వారి అధికారులు ప్రజలను సంగతి మరచి అధికారము అంతా వారి చేతులలోనికి తీసుకొనుటప్రసంభవించినది. మీ తరపున మంత్రిగ వుండు కాలములో తయారుచేసిన జమీందారీ బిల్లు గవర్నమెంటు భూమి పన్నుల విషయమైన బిల్లు, గవర్నమెంటు భూముల మీద జమీందారీ భూముల మీద నీటి పన్నుల విషయమైన బిల్లు మదరాసులో కోటలో వుంచబడి వున్నవి. ఈ రోజున చట్టములు కాకపోయినను ప్రభుత్వాధికారము ప్రజలచేతులలో వున్నది గనుక ఎప్పుడైనను రాజీద్వారాగాని లేక తిరిగి జైలు ప్రోగ్రాం వచ్చిన తరువాతగాని ప్రజలు వారి అధికారము తిరిగి చేలాయించి వారి మంత్రులను ఏర్పరచుకొని ఈ చట్టములను అమలులో పెట్టుకొనుట జరుగవచ్చును.

యిప్పుడు గ్రామపంచాయతీలను ఏర్పరచిన యెడల తిరిగి మంత్రులను ఏర్పరచు కాలమందు ముగ్గురు మంత్రిపదవిలో లేనప్పుడు చేసి చూపించినటువంటి పనినిబట్టి మంత్రులుగ ఏర్పరచుకొనవచ్చును. మీ యిష్టముప్రకారం నడుచుకొనని యెడల మంత్రులను తీసివేసే అధికారము మీ చేతులలోనే వున్నది. కనుక దానిని మీరు గ్రహించుకొని మీరు మంత్రులను ఏర్పరచునప్పుడు మంత్రులు మీ తరపున పని చేయుటకు ఏవిధంగా జాగ్రత్తగ నడుచుకొనజేసెదరో మీరుకూడ జాగ్రత్తగ నడుచుకొని పంచాయతీలను ఏర్పరచుకొని ఎక్కడవారక్కడ గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమము సాగించవలసినదిగ కోరుచున్నాను.

సామ్యవాదముగూర్చి ఉపన్యాసము

బందరు, ఏప్రిల్ 12:—

సామ్యవాదమే మన హిందూదేశదారిద్ర్య విమోచన చేయగల దనియు, సామ్యవాదమును చూచి భయపడుట అనవసరమనియు, సామ్యవాదము మనదేశమునకు సిద్ధించిన నాడే మనదేశము సీడించుచున్న వ్యక్తిగతులు, మతకక్షలు, కులకక్షలు, వర్గకక్షలు అంతరించి సౌభాగ్యము చేకూరుననియు, శ్రీ వెలుగువాడ నరసింహంతులుగారు బందరు పట్టణ కాంగ్రెసుసంఘం వారి గయాజయన్యాయమున నిన్నటిదినం సాయంత్రం గం 6. లకు జాతీయవార సందర్భములో జరిగిన సభలో సామ్యవాదము అను విషయముమీద ఉపన్యసించుచూ చెప్పిరి. (ఉ. వి.)

తూర్పుకృష్ణా కాంగ్రెసు

బందరు, ఏప్రిలు 12:—

లోగడ, తూర్పుకృష్ణా కాంగ్రెసుసంఘపు జనరల్ ఎన్నికలలో దాఖలుకాబడిన నామినేషనులు కొన్ని రద్దుకాబడుటచే, ఎలక్షను ఆఫీసరుగారు శ్రీయుతులు (1) వంగపాటి రంగారెడ్డి (2) విన్నకోట రామలింగం (3) కొలుకుల పెదబసయ్య (4) కటారి వీరరాఘవయ్య (5) పులిపాటి వెంకటేశ్వర్లు (6) బొబ్బా రంగారావు (7) నంబూరి వెంకట్రామరాజు (8) వంగపంట్టి కృష్ణారావు ఎన్నుకొనబడిరని ప్రచురణ చేసిరి. (స్వ. వి)

బళ్లారిలో ఆంధ్రసంవత్సరాది

ఆంధ్ర కర్నాట సీమ సన్యమునకు విజ్ఞప్తి

బళ్లారి, ఏప్రిలు 10 —

బళ్లారి ఆంధ్రసభ, ఆంధ్ర యువజన సంఘములపరముగా, ఇచ్చట నూతనసంవత్సరోత్సవములు మహావైభవముతో జరిగెను.

ఆంధ్రసభవారి గూజమాన్యమున బార్లా హాలులో గొప్ప బహిరంగసభ జరిగెను. బి. జూగప్పగారు, హుజూరు శిరస్తదారు అధ్యక్షతవహించిరి. ఆంధ్రులకు, కన్నడులకు ఒకే సంవత్సరాది దినముండుటను గ్రహించియైన, వీరు సుహృద్భావముతో నుండవలెనని అధ్యక్షులు హెచ్చరించిరి.

ఆంధ్ర సభాధ్యక్షులైన కె నరసింహశాస్త్రిగారు సభోద్దేశ్యములను ప్రస్తావించుచు, కర్ణాటకులైన జూగప్పగారిని పాడు అగ్రాసనమున కన్నుకొనుటను బట్టి, ఆంధ్రులకు కర్ణాటకులయెడ నుండెడి అనురాగము వ్యక్తమగుచున్నదని నొక్కి చెప్పిరి.

కె. శంకరయ్యగారు బళ్లారిలో నున్న వివిధ ఆంధ్ర సంఘములు ఒకటిగా కూడుటకు గల ఆవశ్యకతను నిరూపించిరి

"ఆశ" అనెడి తెనుగు సాంఘిక నాటకమును ప్రదర్శించినపిమ్మట, తాంబూల సత్కారముతో సమాప్తము ముగిసెను. (స్వ వి)

* * *

పెద్దపోతూరు హత్య

నల్గురికి మరణదండన

బళ్లారి, ఏప్రిలు 10: —

27 డిసెంబరు నాడు పెద్దపోతూరులో నున్న పార్టీకక్షల ఫలితముగా జరిగిన వెంకటనరసప్ప అనువారి హత్య సందర్భమున వచ్చిన కేసులో నిన్న సెషన్సుజడ్జి బార్టరు దొరగారు తీర్పుచెప్పుచు, నల్గురు నిందితులకు మరణదండన విధించిరి.

ముద్దాయిలు మహమ్మదీయ పార్టీకి చెందినవారు, నరసప్ప ఎదిరి కమ్మకక్షకు చెందినవాడు. గొడ్డళ్లతోను కర్రలతోను వానిని కొట్టి చంపిరి.

నేరము జరిగినపిమ్మట వానికి స్పృహయుండెడు కావున వాని వాగ్మూలము కృత్రిమమని ముద్దాయిలు రాయపేట హాస్పిటలుకు చెందిన ఒకడాక్టరు సాక్ష్యమును తెచ్చిరి. ప్రభుత్వ వైద్యుడు వాగ్మూలము అసంభవము కాదని తెల్పెను.

ఆసెషన్లు ముద్దాయిలు నిర్దోషులని చెప్పిరి. 11 మంది ముద్దాయి సాక్షులు విచారింపబడిరి. ముద్దాయిలు నేరము నొప్పుకొనలేదు. కాని వీరు నేర మొనర్చినవారనుటకు ప్రత్యక్షసాక్ష్యమున్నదనియు, కావున మరణదండన విధించుచున్నదనియు, కావున మరణదండన విధించుచున్నామనియు జడ్జి తీర్పుకొసంగెను. (స్వ. వి.)

రైతాంగ విద్యాలయము

ఇడపలపాడులో ప్రారంభము

బాపట్ల, ఏప్రిలు 10: —

ఈ సంవత్సరము రామనీడు రైతాంగ విద్యాలయము ప్రారంభోత్సవము నిన్న ఇడపలపాడులో జరిగినది.

కడప వాస్తవ్యులు శ్రీ. సి. ఓబులరెడ్డిగారు అధ్యక్షతవహించుచు 1934 సం॥ మొదట ప్రారంభింపబడినాది రైతాంగ విద్యాలయం నేటివరకు చేసినసేవనుగూర్చి తెల్పిరి. శ్రీ గొంతులచ్చన్నగారు ప్రారంభోత్సవము జరుపుచూ ప్రస్తుతి రాజకీయపరిస్థితినిగూర్చి మాటలాడిరి. రైతుల కష్టాలనుగూర్చి తెల్పిరి. పిమ్మట భారతీదేవిగారు మాటలాడుచూ రైతాంగవిద్యాలయ ఉపయోగమునుగూర్చి స్త్రీలు విద్యనేర్చవలెననియు తెల్పిరి. పిమ్మట కొల్లా వెంకయ్య, కె. బి. కృష్ణ, బాపెన సుబ్బారావు, నరసయ్యగార్లు ఉపన్యసించిరి.

ఆచార్య రంగాగారియొక్కయు, తదితర నాయకులయొక్కయు ఆదర్శములను గర్తించుచూ ప్రభుత్వచర్యను నిరసించుచూ తీర్మానములు చేయబడెను. మందసా కాపులలో, బాధితులైనవారిపట్ల సానుభూతిని తెలుపుచూ తీర్మానము గావింపబడెను. (స్వ. వి.)

విద్యానందం

ఇదివరకు ప్రకటింపబడినటుగా వసంతవిహార శిబిరము మే 1 వ తేదీనుండి ప్రారంభింపబడును. శ్రీ అన్నాప్రగడ కామేశ్వరరావు గారు ప్రభుత్వంవారి ఉత్తరువులవలన స్వగ్రామము వెళ్లవలసివచ్చుటచే వసంతవిహార శిబిరము తిరగతులు ఆపబడవు. వారస్థానే ప్రస్తుతము విద్యావనమునకు ప్రిన్సిపాలుగావున్న శ్రీ బి. రాధాకృష్ణమూర్తిగారు అర్గనైజరుగా వుంటారు. పకాలములో సక్రమముగా క్లాసులు ప్రారంభమగును. అని శిబిరాధికారి అన్నాప్రగడ సరళాదేవిగారు తెలుపుచున్నారు.

వార్షికోత్సవము

మితి విక్రమ సం॥ 12, 13, 14, 15, అనగా ఆదివారము, సోమ, రవి, సోమవారములలో (స్వ 15, 16, 17, 18 ఖుద్దాదాద్) పవిత్రవారి వార్షికోత్సవము హైదరాబాదునందు జరుపబడును.

ఈసభకు శ్రీ పూరీజగన్నాథ గోవర్ధన పీఠాధిపతులు జగద్గురువు శంకరాచార్యులవారైన భారతీ కృష్ణతీర్థులు వచ్చుచున్నారు. (ఉ. వి)

ఉపాధ్యాయ సంగీత పరిషత్తు

కావలి, ఏప్రిలు 11: —

ఉపాధ్యాయ సంగీత పరిషన్మహాసభ మే నెల 10-11 తేదీలు పుష్కరశనివారములలో నెల్లూరు, వేంకటగిరి రాజాగారి కళాశాలాభవనమున జరుగును. ప్రతిదినము ఉదయము 7-30 గంటలవరకు 10-30 వరకును, సాయంత్రము 5 గం॥ లనుండి 7-30 గంటల వరకును మహాసభ జరుగును. రెండు దినములును సాయంత్రము 2-30 గంటల నుండి 4-30 గంటలవరకు విషయనిర్ణయ సభ జరుగును. 10వ తేది ఉదయపు సభకును, 11వ తేది సాయంసభకును అధ్యక్షత వహించుటకు శ్రీయుత బెజవాడ రామచంద్రారెడ్డి బి. ఎ. గారును, 10వ తేది సాయంసభకు అధ్యక్షుల వహించుటకు శ్రీయుత రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ (మైసూరు గారును, 11వ తేది ఉదయపు సభకు అధ్యక్షత వహించుటకు శ్రీయుత మామిడిపూడి వేంకటరంగయ్యపంతులు ఎం. ఏ. (వాత్తరు) గారును దయతో నంగీకరించిరి. విషయ నిర్ణయసభకు శ్రీ పల్లాడి సూర్యనారాయణశాస్త్రిగారు అధ్యక్షత వహింతురు. శ్రీ పరీ అల్లాడి కృష్ణస్వామయ్యర్‌గారు మహాసభను ప్రారంభింతురు. అని ఆహ్వానసంఘము తరపున పల్లి కొండ రంగయ్యగారు తెలుపుచున్నారు. ఇంకను పెక్కురు కళాశాలా పండితులు మహాసభకు వచ్చి ఉపన్యాసము లొసగ నంగీకరించిరి. (ఉ. వి.)

బందరుతాలూకా గౌడమహాసభ

ఏప్రిలు 10: — పై మహాసభ 7 వ తేదీ: మల్లవోలులో పాముర్తి ధర్మయ్యగౌడుగారి అధ్యక్షతనుజరిగెను. అధ్యక్షుడు తమ ఉపన్యాసమున గౌడసంఘీయులు తమ కులబాంధవ విద్యావంతులుగ నొనర్చుటకు సహాయమొనర్చవలెననియు చెల్లపుకట్లు కోఆపరేటివు పద్ధతిని తయారుచేయించుచో మరికొందరికి పని కల్గుననిరి.

తీర్మానములు

పిమ్మట మరికొన్నిటితోపాటు యీ క్రింద తీర్మానములు గావింపబడెను. వృత్తి ఆధారము గాజేసుకొన్న సంఘీయులకు చెల్లము తయారు చేయుపద్ధతిని నేర్పుటకు నొక కమిటీని ఏర్పరచి కోఆపరేటివు పద్ధతిని కొనసాగించవలెనని యు గౌడహాస్టలుకు తన సహాయము చేయవలయునని తీర్మానించిరి. ఈసంఘములున్న ప్రతిగ్రామమునందును కోఆపరేటివు క్రెడిటు సొసయిటీలు నెలకొల్పుటకు కృష్ణాజిల్లా కోఆపరేటివు రిజిస్ట్రారు వారిని యీసభవారు కోరిరి. (ఉ. వి.)

తెనాలి యువజనసంఘము

తెనాలి, ఏప్రిలు 10 —

తెనాలి సంస్కృతి కళాశాలలో శ్రీ వీరోధర జగన్మోహన రావుగారి అధ్యక్షతను యువజన సమావేశము జరిగినది. పి. వెంకటరామయ్య, డి. వి. రామాచారి, ఆర్. సుబ్బారావు మొదలగు వారు యువజనసంఘావశ్యకతను గురించి మాట్లాడిరి. ఈ క్రింద వారు కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడిరి. డి. వి. రామాచారి, ఆర్. సుబ్బారావు టి వెంకట్రామయ్య, వి. శివప్రసాదరావు పి. హెచ్. లక్ష్మీనారాయణగార్లు సభ్యులను చేర్చుటకు తీర్మానింపబడెను. (స్వ. వి)

నందికొట్కూరులో దొమ్మి

కర్నూలు, ఏప్రిలు 11:—

ఈ పట్టణమునకు 30 మైళ్ల దూరములో నున్న నందికొట్కూరు గ్రామములో ముగళ వారము సాయంత్రము ఒక దొమ్మి జరిగెను. యిరు తెగల వారు కొట్లాడి యీటెలు, బల్లెములతో పొడుచుకొనగా ఒకడు చనిపోయెను. మరి యిద్దరికి తీవ్రగాయములు తగిలినవి. నందికొట్కూరు ఆస్పత్రిలో ప్రస్తుతము చికిత్సపొందుచున్నారు నందికొట్కూరు మేజస్ట్రేటుగారు వీరిరువురి మరణ వాఙ్మూలము తీసుకొనిరి. (స్వ. వి.)

సత్తెనపల్లి తాలూకాలో జాతీయవార ప్రచారం

సత్తెనపల్లి, ఏప్రిలు 10: —

7 తేదీలలో శ్రీ కట్టూరి చంద్రమౌళి యన మంత్రి వెంకటప్పయ్య, నూలక్కయ్య, పుప్పాల పాటి కృష్ణయ్య, గుడిపాటి కృష్ణయ్య తాలూకా కాంగ్రెసుకమిటి ప్రెసిడెంటు, సెక్రటరీలును, 1. సత్తెనపల్లి, 2. పేర్నా, 3. క్రోసూరు, 4. మాచవరం గ్రామములలో సంచారము చేసి, మాచవరం గ్రామములో ముద్దాయి వస్త్రములు అమ్మినట్లు తెలియుచున్నది. (స్వ. వి)

పిలేజి కాంగ్రెసుసంఘము

వుప్పలపాడు జిల్లా లెక్కలి తాలూకా నువ్వలచెరువు గ్రామ సేవాసంఘ భవనమున 9 వ తేదీన ప్రకాశం మహోత్సవము శ్రీ కొత్త వెంకటస్వామి శెట్టిగారి అధ్యక్షతను జరిగెను. (ఉ. వి.)

తెనాలి ఎస్టేటు సభ

తెనాలి, ఏప్రిలు 12.—

తెనాలిలో పట్టణపరిధి ఏప్రిలు 16 వ తేదీన శ్రీ బి. గోపాలరెడ్డిగారిచే ప్రారంభింపబడును శ్రీ కల్లూరి సుబ్రహ్మణ్యగారు గుంటూరు జిల్లా బోర్డు అధ్యక్షులు అధ్యక్షత వహింతురు. ప్రదర్శనము 16, 17, 18 తేదీలందు జరుగును. (ఉ. వి.)

ప్రకటన

కృష్ణాజిల్లా బెజవాడ తాలూకా కంకిపాడు గ్రామములో గా పివరాను ముత్తంశెట్టి వీరాస్వామి దివ మనరణగారుకు గుండు నామైనరు కుమారుడు రామలక్ష్మణరావుకు తన స్వార్జితమైన యావదాస్తిని గ్రాసి యిచ్చియున్నాడు యితరులు యెవరు పరరు ఆస్తిని అన్యాక్రాంతము చేసినవి కెల్లనని యి దురూలకముగా ప్రచురించుచున్నాను

ముత్తంశెట్టి రామలక్ష్మణరావు మైనరు కంకిపాడు. గార్డియన్ తల్లి
తి. 13-4-40 } ముత్తంశెట్టిదుర్గాంబ.

మద్రాసు రేడియో

(16 4-1940)

మదరాసు 1. (సి. యు యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. వాద్యం. 8-0 గం తెలుగువార్తలు. 8-5 గం. తమిళమునవార్తలు; 8-10 గం. టాకీవార్తలు 8-50 గం. ఆంగ్లమున వార్తలు, 9-0 గం. ముగింపు

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ డి. వైద్యనాథయ్యర్ (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. స్త్రీలకొరకు (తెలుగు) ఎన్. కామేశ్వరిగారు ఏర్పాటుచేసిన కార్యక్రమం (సరదా స్త్రీలు, పొరుగింటి పిత్తనాలు అను ఉపన్యాసము. 2-0 గం. వాద్యం. 2-30 గం. ముగింపు

సాయం: 4-0 గం. శ్రీ డి. వైద్యనాథయ్యరు (గాత్రం) 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. వాద్యం. 5-10 గం. తెలుగు వార్తలు. 5-15 గం. తమిళమునవార్తలు. 5-20 గం. శ్రీమతి కె. ఎస్. శాంతారాజమ్మ (గాత్రం) 6-0గం. ఆంగ్లమునవార్తలు. 6-5 గం శ్రీమతి జయలక్ష్మి అమ్మాళ్ (వీణెలు) 6-30 గం శ్రీరామజనం (అరవ నాటకం) 7-0 గం. ప్లూడెలు జాపాను కాసు బ్బారావు గారి తెలుగు ఉపన్యాసం. 7-15 గం. గ్రామఫోను. 7-30 గం తెలుగువార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ రామభాగవతారు (గాత్ర

స్వీడనుకు
మిత్రమండలి అభయము

ఆంధ్రపత్రిక

1940 సం॥ ఏప్రిలు 14 తేది ఆదివారము

గొప్ప బ్రిటిషు
నౌకావిజయము

కాంగ్రెసువారు లోకలుబోర్డులు

గూడ విడువవలసి యుండును

రాష్ట్రపతి అభిప్రాయ ప్రకటన

వార్ధాలో నాయకులు చేరుట

నాగపూరు, ఏప్రిలు 13:—

ఇండియా అంతటిలో స్థానికసంస్థల పక్షాలు గెలుచుకున్న కాంగ్రెసువారు గూడ ఆపదవులకు రాజీనామాలు త్వరలో యివ్వవలసి వచ్చునని కాంగ్రెసు అధ్యక్షులు మౌలానా అబుల్ కలాం అజాదుగారు, నేడు సాయంకాలం యీప్రకారమీదుగా వార్ధాకుపోవుచున్నపుడు దెలిపిరి.

కాంగ్రెసు మహాసంగ్రామము ప్రారంభింపనున్న యీ సమయమున యితర స్వల్పవిషయములపై కాంగ్రెసు సభ్యులు కాలం వృథాచేయజాలరు. కాంగ్రెసువారు శాసనసభలలో అధిక సంఖ్యలు గాలేని బెంగాలు, అస్సాం, పంజాబు రాష్ట్రములందు కాంగ్రెసు శాసనసభ్యులు రాజీనామాల నొసంగుట గూర్చి ఆలోచించుచున్నాము. ఆవిషయం వార్ధాలో వర్కింగు కమిటీ సభయందు చర్చింపబడగలదు. అని వారు దెలిపిరి.

అధిక సంఖ్యగనున్న రాష్ట్రములందుగూడా శాసనసభ్యులను బయటకు రమ్మని కోరవచ్చునుగాని, అపుడు ఆ రాష్ట్రములలో అల్పసంఖ్యా పార్టీలతో బ్రిటిషుప్రభుత్వము వారు మంత్రివర్గము లేర్పరచుటకు అవకాశమిచ్చును గావున ఆ విషయం ఆలోచింపనవసరంలేదు అనిచెప్పిరి.

అజదుగారు వేడుకి అమరావతికి 50 మైళ్ల దూరమునందున్న చికల్దయందు గడుపవలెనని జమన్లాలు బజాజుగారు సూచించిరి. బహుశ అట మూడునెల లుండురు.

వర్ధాలో సన్నాహం

వర్ధా, ఏప్రిలు 13:—

కాంగ్రెసు అధ్యక్షులను అజదుగారు కలకత్తా మెయిలులో, నేడురాగానే, మహాదేవ దేశాయిగారును, యితర కాంగ్రెసు ప్రచారకులు పూలదండలువేసి సన్మానించిరి. ముఖ్యమయిన వీధులగుండా ఊరేగింపుచేసిరి. విద్యార్థులు, దేశసేవికలు బారులుకట్టి చెరిజై పునిలచిరి. అసఫాలీగారు గ్రాండుట్రంకురోడువద్ద సన్మానించిరి.

డా॥ రాజేంద్రప్రసాదుగారు 15 తేదీన వస్తారు. సరోజినిదేవిగారు నేడు రాత్రి వస్తారు. మిగిలినవారంతా రేపు రాగలరు.

అజదుగారు నేడు రాత్రో రేపో గాంధిగారిని చూచి వర్కింగుకమిటీలో చర్చనీయాంశములగూర్చి సంప్రదించెదరు.

త్రివిధ కార్యక్రమం

మహాత్ముడు త్రివిధ నిర్మాణ కార్యక్రమము సూచించెను. అవి హిందూ ముస్లిము సఖ్యత, హరిజనోద్ధరణ, రాట్నం ఖద్దరు. ఈ కార్యక్రమం జయప్రదంగా కొనసాగించవలెను. హిందూ ముస్లిము ఐకమత్యం లేనిది అభివృద్ధి చేకూరదు. బలహీనులు ప్రపంచ బోధకులు కాజేరరు. ఇండియా ప్రపంచానికి ప్రత్యేక సందేశ మొసంగవలెనన్న మనం బలం కలిగియుండవలెను" అని అజదుగారు నేడు జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించుచు పలికిరి.

"అస్పృశ్యతా పోగొట్టుటకు హరిజనులను మనతో సమానులుగా చూచుకోజాలము. ఖద్దరు రాట్నము పేదల కన్నం కల్పించును. మన కార్యక్రమంలో వారికి ప్రాధాన్యత గలదు అని దెల్పిరి. (అ. ప్రె.)

ఉద్యోగములలో ఎక్కువ వంతు

అల్పసంఖ్యాక సంఘముల సంతృప్తి నిమిత్తం

సింధు మంత్రివర్గ నిర్ణయం

కరాచి, ఏప్రిలు 14:—

సింధురాష్ట్రములో అధికసంఖ్యాక సంఘమునకు ప్రభుత్వోద్యోగములలో నూటికి 60-వ వంతు, మిగత సంఘములకు నూటికి 40-వ వంతు ఉండునని సింధు మంత్రివర్గంవారు నిర్ణయించిరి. ఈ వంతులను ఈ సంఘములు పొందునట్లు ఎట్టి ఏర్పాట్లు గావింపవలెనో సలహా యిచ్చుటకు గాను, ప్రజాప్రముఖులను ఈ నెలాఖరున సమావేశపరచగలరు. (యు. ప్రె.)

తపాలా నిషేధము

ఇండియా ప్రభుత్వంవారి ఉత్తర్వు

క్రొత్తఢిల్లి, ఏప్రిలు 13:—

నార్వే, స్వీడను, ఫిన్లండు, లెటోనియా, లిథువేనియా, రష్యాలకు ఉత్తరములు తప్ప మిగతటపా ఇండియానుండి అందచేయబడవని ఇండియాప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు. వెంటనే ఈ నిషేధ మమలుకు వచ్చును. ఇదివరకే పంపబడిన టపా పంపినవారికి తిరిగి పంపివేయబడును. (అ ప్రె)

మందుగనులనుండి రక్షించు పరికరములు

ఇండియాలో తయారగుచున్నవి

క్రొత్తఢిల్లీ, ఏప్రిలు 13:—

జర్మనీవారు పెట్టుచున్న స్కాంతిపునందు గనులు ఓడలవరిజేసి నాశనముచేయకుండ ఆ ఆకర్షణశక్తిని ప్రతిఘటించి ఓడలను రక్షించునిమిత్తము ప్రతివారం 50 మైళ్లపాడుగు చొప్పున ఇండియాలో ఇండియన్ కెబిల్ కంపెనీలో తయారగుచున్నది. ఇండియా రేవులలోను, ఇండియాతీరమునకు తూర్పువైపు పడమరను ఉన్న బ్రిటిషువారి రేవులలోను ఓడలకు ఈ తీగెలు, ఇండియా నావికదళాధికారుల యాజమాన్యమున అమర్చబడుచున్నవి. (అ. ప్రె.)

సింధు మంత్రివర్గము

బలపరుచుకొను ప్రయత్నము

కరాచి, ఏప్రిలు 14:—

సింధు మంత్రివర్గంవారు తమ పార్టీబలమును వృద్ధిచేసికొనుటకు గట్టిప్రయత్నములు చేయుచున్నారు. సింధు సేమనిలిస్టుపార్టీ అను క్రొత్త పార్టీని ఏర్పరుచుట వారిసంకల్పము. ఇందుకు గాను వివిధసంఘముల ప్రతినిధులను సుమారు 50 మందిని ఈ నెల మూడవ వారములో సమావేశపరుచుచున్నారు. అన్ని సంఘములు అనుసరింపదగు జాతీయకార్యక్రమమును ఈ సమావేశము తీయారుచేయును. గ్రామములలో హిందువుల రక్షణకొరకు, సివిలిగార్డులను నియమించువిధానమును వివరముగా తయారుచేయును.

ఈ సమావేశములో ఏర్పడు సేవనలిస్టుపార్టిలో అన్ని సంఘములవారును సభ్యులుగా నుండవచ్చును. ఈ పార్టీ సింధు అసెంబ్లీ ఎన్నికలలోను, స్థానికసంస్థల ఎన్నికలలోను పోటీచేయుచుండును. (అ. ప్రె)

ఎగుమతులు హెచ్చుట

కవకాశము

సప్లైయిశాఖను బలపరచుట

క్రొత్తఢిల్లీ, ఏప్రిలు 13:—

యుద్ధంలో ఇటీవలిసంభవములు చూడగా మన ఎగుమతులు హెచ్చు సూచన కనుపించుచున్నది. ఈఅవకాశమును పూర్తిగా దేశలాభము కొరకు ఉపయోగించుటకుగాను ఇండియా ప్రభుత్వంవారు తమ సప్లైయిశాఖను బలపరుచుచున్నారు. ఆశాఖయొక్క బాధ్యతలు ఎక్కువ స్పష్టముగా నిర్ణయింపబడినవి. వివిధక్రయ సంస్థలమీద ప్రభుత్వంవారి యుద్ధసప్లైయిబోర్డునకుండు అధికారము విస్తరింపబడినది. క్రొత్తగా సృష్టింపబడిన పారిశ్రామిక శాస్త్రీయ పరిశోధనబోర్డుకు సప్లైయిశాఖకు అత్యంత సన్నిహితమగు సంబంధము ఏర్పరుచుటవలన రెండునుకలిసి పనిచేయుటకు వీలగుచున్నది. పారిశ్రామిక పరిశోధకబోర్డు వెంటనే పరిశోధించుటకు ఇరవై అంశములు సిద్ధముగానున్నవి. త్వరలో పరిశోధన ప్రారంభమగును. దేశములో పరిశ్రమలు ఏరీతిగా ఈయుద్ధావకాశముపయోగించి వృద్ధికావలెనో, ఒక విధానమును, పరిశోధించి నిర్ణయించుటకు గాను ఈపారిశ్రామిక శాస్త్రీయ పరిశోధకబోర్డు ఇటీవలనే ఏర్పాటు కాబడెను. (అ. ప్రె.)

జపానుతో వర్తక సంభాషణలు

త్వరలో తిరిగి ప్రారంభమగును

కరాచీ, ఏప్రిలు 11:—

వర్తకపు టాడంబడికి కొరకు జపాను ప్రతినిధులకు భారతీయ ప్రతినిధులకు మధ్య సంభాషణలు మే నెలారంభములో తిరిగి ప్రారంభమగునని, జపాను వైస్ కౌన్సులు తెలిపెను. (అ. ప్రె.)

గ్రామాభివృద్ధి

విద్యార్థులకు శిక్షణ

కలకత్తా, ఏప్రిలు 12:—

కలకత్తా విశ్వవిద్యాలయవిద్యార్థులకు ఎండాకాలపు సెలవులు ప్రారంభము కాకముందు ఒక వారముపాటు గ్రామపునర్నిర్మాణ విధమును బోధించుటకు బెంగాలుప్రభుత్వంవారు ఏర్పాటు గావించిరి (అ. ప్రె)

జలియనువాలాబాగ్

ప్రాణత్యాగులకు గౌరవం

అమృతసరులో జాతీయవారోత్సవం

వివిధరాష్ట్రములనుండి పూలదండలు

అమృతసరు, ఏప్రెలు 13:—

జాతీయవారము జరోత్సవములు సాహిదీగంజ్ కాంగ్రెసు పతాకము స్థాపించుటతో నేడు ముగిసెను. ఆనాడు జలియనువాలాబాగు దురంతమునందు ప్రాణాలు త్యాగంచేసిన వీరుల స్మరించుచు, అచ్చోటనే డా॥ ఎస్. డి. కిచ్లు గారు, పతాకప్రతిష్ఠ జరిపిరి. 51 పతాకాలు కాయలు ప్రేల్చబడెను. పలువురు స్త్రీలుగూడ సభకు వచ్చియుండిరి.

ఇండియా అన్నిప్రాంతములనుండి సుమారు 70 సంస్థల నాయకులు పూలదండలు పంపినవి. ప్రాణత్యాగుల స్మారకచిహ్నముగా అచ్చోటనున్న మాయిమట్టు యీనాడండలు నిలుపబడెను. ముందు కిచులూ గారొక దండవేసిరి. తరువాత వరుసగ అజదు, సెహ్రూ, పంటు, పురుషోత్తమదాసు టాండనుగార్లు పంపిన దండలుంచబడెను. తరువాత ఆంధ్ర, సం॥రాష్ట్రి, బొంబాయి, కేరళ రాష్ట్రసంఘములును, గాంధిఆశ్రమము పంపినవి ఉంచబడెను. చాలదండలు రంగురంగుల ఖద్దరుతో పూలవలె కుట్టబడినవి గలవు.

డా॥ కిచులూ గారు పతాకోత్సవం జరుపుచు, త్రివర్ణపతాకం అందరికి చెందినదనియు, దాని గౌరవమును మనమంతా కాపాడవలెననియు దెలిపిరి. స్వరాజ్యమనగా భారతదేశమును భారతీయులు పరిపాలించుట గాని, ఏకక్క సంఘం పరిపాలన కాదనిరి. మహాత్మగాంధిగారి నాయకత్వమును అనుసరింపమని ప్రోత్సహించిరి.

ఢిల్లీలో జాతీయవారం ఆఖరు దినమున ఫార్వర్డుబ్లాకువారొక ఉత్సవం జరిపి, రాజీచిహ్నమగు విగ్రహం చేసి దహనపరచిరి. లఖ్నోలో జాతీయవారమునందు రూ 2,000 విలువగల ఖద్దరు విక్రయించబడెను. 125 సత్యాగ్రహులు చేర్చుకొనబడిరి.

విభజనవలన సాంఘిక సమస్య పరిష్కారం కాదు

బొంబాయి, ఏప్రిలు 13:—

ఇండియాను రెండు జాతులుగల రెండు భాగములుగ విభజించినంత మాత్రమున సాంఘిక సమస్య పరిష్కరింపబడదు. అని బి. జి. ఖేరుగారు, బొంబాయి పాత ప్రధాని బొరివిలియందు జాతీయవార సభయందుపన్యసించుచు దెలిపిరి.

ఈ విభజన తలపెట్టినవారికి చరిత్ర తెలిసినట్లుకాదు. రాజకీయ, భూగోళ, ఆర్థిక శాస్త్రముల ప్రకారము ఇండియా ఒకే జాతి, ఒకే దేశం. హిందూ ముస్లిము సఖ్యతకు ప్రజాయుక్త, సభయే సాధనము. అన్ని దేశాలలో వేరువేరు సంఘాలున్నాయికాని అవి యెప్పుడు జాతీయ స్వాతంత్ర్యానికి అడ్డుతగులలేదు. మనదేశం స్వాతంత్ర్యంకోసం యింకనెంతో కాలం వేచియుండనేరదు. కావున మహాత్ముడు నాయకత్వం వహింప అంగీకరించెను. అని ఖేరుగారు దెలిపిరి. (అ.ప్రె.)

నాగపూరు కాంగ్రెసు ఎన్నికలు రద్దు

నాగపూరు, ఏప్రిలు 13:—

నేటు పున్నం చందు రంక, ఎం. ఆర్. ఆవారి, లంజివార్కుగార్లు అ. భా. కాంగ్రెసు, సంఘమునకు ఎన్నుకొనబడుట సక్రమం కాదని విచారణ సంఘంవారు తీర్పునెప్పిరి. తిరిగి ఎన్నికలు జరుగును. (అ ప్రె.)

మహారాష్ట్ర ఫార్వర్డుబ్లాకు

పూనా, ఏప్రిలు 13:—

మహారాష్ట్ర ఫార్వర్డుబ్లాకు కార్యవర్గంవారు అధ్యక్షులగు సేనాపతి బాపతుగారు అరెస్టుచేయబడినందున, వారిస్థానం ఖాళీగానుంచి, ఉపాధ్యక్ష కార్యదర్శుల ద్వారానే పనిచేయుటకు నిశ్చయించెను. వస్తాదు గులాం దస్తగిరుగారు ఉపాధ్యక్షులుగను, బాబాలెగారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి. (అ. ప్రె.)

చెఱకుధరల మార్పు

బీహారుప్రభుత్వ ప్రకటన

పాట్నా, ఏప్రిల్ 12:—

ఫ్యాక్టరీకి 5 మైళ్ల చుట్టుకొలతలో కొనుచెఱకుకు మణుకు 6 అణాల కానీచొప్పున ఏప్రిలు ఆఖరువరకును, మే 1వ తేదినుండి పంటకాలము ఆఖరువరకు 5 అణాలన్నర చొప్పున బీహారు ప్రభుత్వంవారు ధర నిర్ణయించుచు ప్రకటన చేయుచున్నారు.

పెన్సును రద్దుచేసినసంగతి వేరొక ప్రకటన తెలుపుచున్నది. (అ ప్రె.)

విజయనగరం మహారాజుగారు

సంస్కృత కళాశాల డైమండుజూబిలీ ఉత్సవానికి వీరు వచ్చినపుడు రజతపేటికయందు పన్నాగపత్ర మొసంగబడెను.

బీహారు కార్మికులకు సౌకర్యములు

విచారణకమిటీ నివేదిక

జీతములకు కనీసపరిమితి నిర్ణయం

తగాదాలు తీర్చుటకు గట్టిసూచనలు

యూనియనుల సంగీకరించితీరవలెను

పాట్నా, ఏప్రిలు 13:—

కార్మికుల కుండవలసిన సౌకర్యములను గురించి విచారించుటకు బీహారు ప్రభుత్వంవారిచే నియమింపబడిన కమిటీనివేదికను పూర్తిచేసెను నివేదికలో ఈ క్రింది ముఖ్యమైన సూచనలున్నవి:

"కార్మిక యూనియనులను పరిశ్రమల యజమానులు ఆనేక విధముల నిరుత్సాహపరచుచున్నారు. యూనియనుసభ్యులకు కార్మికులను హీనముగా చూచును ఏదోఒక పేరుపెట్టి శిక్షలు విధించుచున్నారు. ఇందువల్ల యూనియనులలో ఎక్కువమంది చేరకపోవుటయు కార్మికులు యూనియనులద్వారా సమష్టిగా యజమానులతో తమ యిబ్బందులను గురించి చేరములూడజాలకపోవుటయు జరుగుచున్నది. యజమానులిట్టి పనులు చెయ్యకుండ ప్రభుత్వంవారు నిరుత్సాహపరచవలెను. ఫ్యాక్టరీలో పనిచేయుచున్న కార్మికులలో నూటికి 5 వంతు మందియైనను సభ్యులుగా చేరియుండి ఆరు నెలలనుండి నడుచుచు రిజిస్టరైయున్న కార్మిక యూనియనులను యజమానులు నిర్బంధముగా అంగీకరించితీరవలెను.

"కార్మికులకు యజమానులకు తగాదాలు యేర్పడినపుడు సమ్మెలు, ఫ్యాక్టరీమూసివేయుట జరుగకుండ 15రోజులపాటు ప్రభుత్వంవారు నిషేధించి ఆలోగా రాజీప్రయత్నములు చేసితీరవలెను. ఉభయపార్టీలసమ్మతిమీద మధ్యవర్తిత్వం జరుగవచ్చును. తగాదాల పరిష్కారమునకు పారిశ్రామిక కోర్టును వెంటనే స్థాపించవలెను.

"కార్మికశాఖ, కార్మికకమిషనరు, డెప్యూటీ కమిషనరు ఇద్దరు అసిస్టెంటులు అవసరము."

కనీసజీతపరిమితులను విధించుటలో, వివిధ పరిశ్రమలస్థితిగతులు వివిధపారిశ్రామిక పట్టణములలో జీవితవ్యయము ఇత్యాది పరిస్థితులన్నియు లెక్కకు గైకొనబడినవి. కార్మికుల జీతముల చట్టమును అన్ని గనులకును, ఫ్యాక్టరీచట్టమును అన్ని ఫ్యాక్టరీలకును వర్తింపజేయవలెనని నివేదిక కోరుచున్నది.

నివేదికలోని సూచనలను 5 సంవత్సరముల లోగా పూర్తిగా అమలుకు తేవలెనని నివేదికయొక్క అభిప్రాయము. ఇందుకుగాను ప్రభుత్వంవారికి పట్టుఖర్చు రెండు లక్షలనియు, కనీస జీతనిర్ణయము మూలంగా యజమానులకుఖర్చునూటికి 20 చొప్పున హెచ్చువచ్చుననియు నివేదిక లెక్కవేయుచున్నది.

పరిశ్రమలు హీనస్థితిలోనున్నచో ప్రభుత్వంవారు ఈ సూచనలను అమలుపరచుటలో దాక్షిణ్యముచూపుట నివేదికకు సమ్మతమే. (అ. ప్రె)

పంటలరవాణా

సింధులో రైలుమార్గముల నిర్మాణం

కరాచి, ఏప్రిలు 11:—

పంటలరవాణాలకు వసతిగా సింధురాష్ట్రములో రైల్వే నిర్మాణములకు పట్టుఖర్చు 75 లక్షలని అంచనావేయబడినది. వీటిలో ఖద్రో నవాబ్షా రైల్వేఒకటి రాష్ట్రములో ప్రత్తిపండించుప్రదేశములను పూర్గాప్ నవాబ్షాలకు లాభించునిమిత్తకిందూరు రయిల్వేవారి రెయిల్లుడుచుచున్నవి. సింధు రయిటుబ్యాంకు ఫీడర్ రైల్వే ఈ జూలైనెలలో పూర్తిఅగును. (అ. ప్రె.)

చర్కా, స్వరాజ్యం, అహింస

అన్నిమతాలవారి స్వరాజ్యానికి చరకాయే సాధనమార్గం

అహింసలో విశ్వాసం లేనిది చరకా నిరుపయోగం

ప్రభుత్వం అహింస అవలంబించుట

మహాత్ముడు శాసనోల్లంఘనం షరతులు దెల్పుట

బొంబాయి, ఏప్రిలు 13:—

"స్వాతంత్ర్యపిపాసగల దేశాభిమానులుగూడ రాట్నాన్ని చిన్నచూపు చూస్తారు. చరిత్ర గ్రంథాలలో అది లేదని వెపతారు." మహాత్మా గాంధిగారు హరిజనపత్రికలో రాట్నం, స్వరాజ్యం అహింసకుగల అవినాభావసంబంధం తెల్పుచు వ్రాసిన వ్యాసంలో సూచించారు

సామాన్య జనులకు రాట్నము పెన్నిధానము. గ్రామములందు వ్యవసాయమునకు తోడురాబడిగమండి గౌరవము నొసంగును. వితంతువులకు రాట్నమే మిత్రుడు, అది గ్రామస్థుల సోమరితనము పోగొట్టును. చర్కాయందు అన్ని పరిశ్రమలు యిమిడియున్నవి. 700,000 గ్రామాలు స్వయం సమృద్ధిగానుండుటకు రాట్నం తోడ్పడగలదు. చర్కాపోయినచో యితర గ్రామపరిశ్రమలుగూడ నశించును. ఇతర దేశాల సామ్యము మనదేశానికి పనికిరాదు. ఇతరపారిశ్రామిక దేశాలు యితర దేశాలను కొల్లగొట్టుచున్నవి. ఇండియా కొల్లగొట్టబడుచున్నది. కావున గ్రామస్థులు తమప్రాతిసంపద తిరిగి చేకూర్చుకొనవలెను. చర్కా పునరుద్ధరణమే గ్రామస్థుల సర్వాశయము. రాట్నము పేదలగు మహమ్మదీయులకు, హిందువులకు ఒకేవిధముగ లాభించెను. లక్షలకొలది గ్రామస్థులకు సుమారు 5 కోట్లరూపాయల రాబడి చేకూర్చెను. కావున, అన్నిమతములవారికి స్వరాజ్యం సంపాదించేసాధన రాట్నమేనని నేను నిస్సందేహంగా చెప్పగలను" అని గాంధిగారు వ్రాసిరి.

అహింసలేని రాట్నం నిరర్థకం

కాని రాట్నం స్వరాజ్యం లేదు, ప్రజలకు అహింసయందు విశ్వాసంలేకున్నచో రాట్నం కదలనే కదలదు. అంటే ఉత్సాహం పురిగొల్పదు. స్వాతంత్ర్యపిపాసగల దేశాభిమానులు రాట్నాన్ని చిన్నచూపు చూస్తున్నారు. చరిత్ర గ్రంథాలలో దానికొరకు నిరర్థకంగా వెదుకుదురు. స్వాతంత్ర్యపిపాసులు పోరాడి విదేశీపాలకుని తరిమివేయాలని అనుకుందురు. లోపాలన్నిటికి ఆతనినే ఆరోపించి తమకేవి లేవనుకొందురు. రక్తపాతంతో స్వాతంత్ర్యం సంపాదించిన దేశాలచరిత్ర నిదర్శనంగా చూపుతారు. దౌర్జన్యంలేని రాట్నం కేవలం నిరుపయోగంగా వారి కగపడుతుంది.

1919 లో ఇండియాలో స్వాతంత్ర్యప్రియులకు స్వరాజ్యసాధనగ అహింసా మార్గమును, రాట్నమే అహింసకు చిహ్నముగను ఎరుకపరుచబడెను. 1921 లో జాతీయపతాకమునందు రాట్నానికి గౌరవప్రదమగు తావు దొరికెను. కాని అహింసాసిద్ధాంతం మాత్రం ఇండియా హృదయంలో నాటుకపోలేదు. కావున రాట్నమునకు అర్హతను ప్రాధాన్యత చేకూరలేదు. కాంగ్రెసువాదులంతా అహింసయందు పూర్ణవిశ్వాసము కలిగియున్నగాని రాట్నం అర్హస్థానం పడయజాలదు. వారట్టి విశ్వాస మలవరచుకొన్నచో, రాట్నముతప్ప అహింసాచిహ్నము వేరేలేదనియు, అది సర్వవ్యాపకమైనగాని అహింసా తత్వప్రకటన వెల్లడికాదనియు, వారు సులభముగ గ్రహించకల్గుదురు. అహింస అలవరచుకొంది శాంతియుతమగు శాసనోల్లంఘనం జరుగగలదు.

నేను సూచించే షరతులు అనుసరించనిదిగ నేను శాసనోల్లంఘనం ప్రారంభించలేను" అని గాంధిగారు ముగించిరి.

ప్రభుత్వం: అహింస

దేశరక్షణగూడ కష్టంకాదు

"ప్రభుత్వంగూడ అహింసా మార్గమును అవలంబించుటకు ప్రస్తుతం అవకాశాలు అట్టేలేవని నాకు అనుమానంగా నున్నది" అని గాంధిమహాత్ముడు ఒక అమెరికను మిత్రునకు ప్రత్యుత్తరంగా వ్రాసెను. ఇండియాలో ప్రభుత్వం అహింసావిధానం అనుసరించుటకు యే మాత్రం అవకాశం గలదని ఆశిడడిగెను. మహాత్ముడు అహింసయొక్క శక్తినిగూర్చి తన వ్యక్తిగతాభిప్రాయం దెల్పుచు యిట్లు వ్రాసెను:—

"ప్రజలలో అత్యంత అధిక సంఖ్యాకులు అహింసా విధాన మవలంబించుచో ప్రభుత్వంగూడ అహింసా పద్ధతులలో నడిపించ వచ్చునని నేను నమ్ముచున్నాను. అట్టి ప్రభుత్వము ఇండియా ఒక్క దేశములో మాత్రమే స్థాపింపబడ గలదు ఆ సిద్ధాంతమును నేను పరిశోధించి చూస్తున్నాను. ఇండియా అహింసా మార్గాన స్వాతంత్ర్యం బడసిందను కోండి, అపుడు అహింసతోనే ఆ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోగలదు. అహింసనను సరించు వ్యక్తి గాని, సంఘంగాని. బయటవారు తన్ను కొడతారని అనుకోండు, అందుకు తగుయేర్పాటు చేసుకోండు, కీడేసంభవించుచో అహింస నుసరించువారికి రెండేమార్గాలుగలవు. దౌర్జన్యంచేయువారికి, లొంగిపోవుట కాని వానికి సహకారంచేయరాదు.

దౌర్జన్యాన్ని ఎదుర్కొనేవిధం

ఉదాహరణకు నీలోవంటి రాక్షసభావంగల వారు ఇండియాపై పడతారనుకుందాం. ప్రభుత్వ ప్రతినిధులు వానిరానిచ్చి, ప్రజలుమాత్రం అతనికెట్టిసహాయం చేయరని చెప్పను. లొంగిపోవుటకన్న వారు చావే కోరుకుందురు.

రెండవమార్గం, అహింసాశిక్షణ పొందిన ప్రజలు శాంతంగానే దౌర్జన్యపరుని ఎదుర్కొనుట ఆయుధాలుధరించుకన్న ఉండెనని ఫిరంగులకు ఆహుతియగుదురు. రెండు పద్ధతులలో లీలమైన భావమేమన, నీలోవంటి క్రూరునకు గూడ హృదయం లేకపోలేదని లెక్కలేనంతమంది స్త్రీలు పురుషులు తండోపతండముగ అకస్మాత్తుగ ఎదురుపడి, తన దౌర్జన్యానికి లొంగిపోవుట యిష్టంలేక చస్తున్నారంటే, అతని హృదయం, ఆశనివెంటనుండు పైన్య హృదయం కరుగకమానదు. నిజానికి చూస్తే, అతని దౌర్జన్యంగా ఎదుర్కొని చచ్చినంత మందికన్న, ఎక్కువమంది చావకపోవచ్చును. ఆయుధాలకు, రక్షణ యేర్పాటులకు ఖర్చులుండవు. ప్రజలు పొందిన అహింసాత్మకమగు శిక్షణ, వారి, నైతికబలమును విశేషంగా వృద్ధిచేయును. ఆయుధ యుద్ధంలో సైనికులు చూపే ధైర్యసాహసాలకన్న ఎక్కువ ధైర్యసాహసములను యీ స్త్రీ పురుషులు చూపగిలరు. రెండింటిలోను ధైర్యమున్నది చావడంలో ఉందిగాని చంపడంలో లేదు." (అ. ప్రె.)

అ. భా. హిందూ యువక సభ

నాగపూరు, ఏప్రిలు 13 —

ముస్లిములీగు ఇండియాను విభజించే యత్నాలను ప్రతిఘటించుటకు అ. భా. హిందూ యువకసభ వచ్చేనెలలో చాందాయందు జరుపుటకు ఏర్పాటులు జరుగుచున్నవి. (అ. ప్రె)

ఫార్వర్డుబ్లాకు అరెస్టులు

కలకత్తాలో పలువురను ఖైదు చేయుట

అర్ధరాత్రి ఇండ్ల సోదాలు

కలకత్తా, ఏప్రిలు 13:—

కాంగ్రెసులో వామపక్షనాయకులు పలువురను పోలీసువారు నేడు ప్రాతఃకాలమున అరెస్టు చేసిరి. వారిలో పేర్గాంచిన ప్రచారకులు సత్యరంజనబక్షిగారు, బెంగాలు రాష్ట్ర ఫార్వర్డుబ్లాకు కార్యదర్శి ఫార్వర్డుపత్రిక సంపాదకులు డా॥ భూపాల బోసు (అండమాను ప్రాతఖైదీ) హెచ్. ఎం. గోషు, భుపేను రక్షితులొనిరాయి మనోరంజన గుప్త మున్నగువారు, పెక్కండ్రు ప్రాతడిటెన్యూలు గలరు. రాత్రి 2 గంటలకు వీరియిండ్లు పోలీసువారు సోదాచేయుట ప్రారంభించిరి.

లిబాంపు దుర్నయం కేసు ఖైదీయగు మిసు ఉజ్జల మజుందారు అను స్త్రీ యిల్లుగూడ సోదాచేసిరి. కాని ఆమెను అరెస్టుచేయలేదు. ఇండియా రక్షణ ప్రకారం అరెస్టులు జరిగినవి. 11 మంది అరెస్టుచేయబడిరి 16 యిండ్లు సోదాచేసిరి.

ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యదర్శి బలసింగుగారు, కార్మికనాయకుడు రామచంద్రగారు ఢిల్లిలో అరెస్టుచేయబడిరి.

అలహాబాదులో

జాతీయవారం సభల సందర్భమున 11 మంది ఫార్వర్డుబ్లాకువారు అరెస్టు చేయబడిరి.

పంజాబులో సాగ్గాడా యనుగ్రామమునందు పోలీసువారు లైసెన్సులేని మందుగుండు ఆయుధాలు దొరికినందున ఆర్గురిని అరెస్టుచేసిరి.

కోవిల్లాయందు కవీంద్రమోహన గోస్వామియను డిటెన్యూవద్ద నిషిద్ధగ్రంథం దొరికినందుకు 2 సం॥ లు కఠినశిక్ష విధించబడెను.

డక్కాలో ఫార్వర్డుబ్లాకు చెందిన ఒకకేసులో బేషుచంద్రనందగారు, అనిలచంద్రనంది, క్షితీంద్రదేశగార్లు అరెస్టుచేయబడిరి. వారియిళ్లుకూడ సోదాచేసిరి. అనిలసేనుగారిని స్వగ్రామంలో ఉండమని ఉత్తరువుచేసిరి.

కాశీలో కొత్వాలిపై జాతీయపతాకం స్థాపించ యత్నించిన ఐదుసరుయంకులను మేజిస్ట్రేటు విడుదలచేసెను. వారు క్షమాపణ కోరిరి.

Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press, 5 & 7, Thambu Chetty St., Madras.